



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 27, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం


# మత్తు పదార్థాల నివారణకు
# ప్రత్యేక ప్రణాళికతో చర్యలు



- గంజాయి రవాణాను అరికట్టడంలో రాష్ట్రంలో భద్రాద్రి జిల్లాదే కీలక పాత్ర
- ఎస్పీ రోహిత్ రాజు
- మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- జిల్లా పోలీసు శాఖ కృషి ప్రశంసనీయం కలెక్టర్ జితేష్.వి పాటిల్



2 లో..

**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్) -**మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్బంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు పట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు బుధవారం అవగాహనా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజులు పాల్గొన్నారు.



# యువతా మేలుకో....
# మత్తు పదార్థాలు మానుకో..

## -యం ఎల్ ఏ జారే ఆదినారాయణ పిలుపు..



2 లో..

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** యువత మేలుకో....మత్తు పదార్థాలు మానుకో.. అనే నినాదంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో దమ్మపేట పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ కార్యక్రమంలో పాల్గొని యువతకు సందేశాన్ని అందించారు మత్తు పదార్థాల బానిసత్వం నుండి యువకులు మేలుకొని గంజాయి మద్యం లాంటి ప్రాణహాని కలిగించే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని
## పరామర్శించిన తుమ్మల




4 లో..

# డ్రగ్ రహిత సమాజమే లక్ష్యం



2 లో..

- యువత, విద్యార్థులు డ్రగ్స్ సోల్జర్స్ గా మారాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

# మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక ప్రణాళికతో చర్యలు











ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ర్యాలీలో పాల్గొన్న అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా గల మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేధిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఈ ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టడం జరిగిందన్నారు. గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. ఎంతోమంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మండుటెండను కూడా లెక్కచేయకుండా ఈ ర్యాలీలో పాల్గొని గంజాయి రహిత సమాజం కొరకు కదిలి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో కీలకమని తెలియజేసారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యువతియువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత సమాజమే లక్ష్యం





కొత్తగూడెం, సూర్య(మేజర్‌న్యూస్) – అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహణ చెపట్టారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, దివ్యాంగులతో చేపట్టిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డ్రగ్ దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా అతిపెద్ద జిల్లా అని, ఇంత పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, వయోవృద్ధులు, యువత ఇంత ఎండలో ర్యాలీలో పాల్గొనడం స్ఫూర్తి కలిగించిందని తెలిపారు. యువత దివ్యాంగులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి, డ్రగ్స్ సోల్జర్స్ గా మారాలని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వారం రోజుల పాటు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దేహం ఉన్నది మన దేశం కోసమని మాదకద్రవ్యాలు సేవించి దేహాన్ని పాడు చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, జిల్లా సంక్షేమ అధికారి విజేత, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, దివ్యాంగులు, వయోవృతులు, ట్రాన్స్ జెండర్స్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతా మేలుకో.. మత్తు పదార్థాలు మానుకో..



నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై కుటుంబాలను, కన్న తల్లిదండ్రులను, పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండాల్సిన సమయంలో కుటుంబ విలువలను విస్మరించి మత్తు పదార్థాల బానిసత్వంలో కుటుంబాలను చెల్లాచెదురు చేస్తున్నారని అన్నారు అనంతరం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, మద్యం సేవించి వాహనాలపై అతివేగంగా వెళు తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న యువకుల జీవితాలు అర్ధాంతరంగా ముగుస్తున్నాయన్నారు. కని పెంచిన తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకోకుండా మత్తు పదార్థాల మాయలో చిక్కుకొని యువకులు బానిసత్వాన్ని బరాయిస్తున్నారన్నారు. ఈ దిశలోనే చెడు వ్యసనాలకు బానిస కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాలను సేవించకుండా పోలీస్ యంత్రాంగం కఠినంగా శిక్షించడానికి టిజిఎన్ఏబి అనే కొత్త విభాగాన్ని తీసుకొచ్చిందని ఆయన అన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సేవించే వారిపై కఠినమైన శిక్షలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే స్థానికంగా ఉన్న పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డి, ఎంపీపీ సోయం ప్రసాద్, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జాను నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర్ రావు, చిన్నంశెట్టి యుగంధర్, యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, పలుకుల సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి..

**– ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నిర్లక్ష్యం,**
**– పంచాయతీ కార్యదర్శి పర్యవక్షణ లోపం వల్లే యువకుడు మృతి**
**– ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యుత్ షాక్ గురై ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గుంపెన పంచాయతీ కోయకట్టుగూడెం గ్రామంలో పంచాయతీ కి సంబంధించిన మోటర్ రిపేర్ కి రావడంతో పంచాయతీ కార్యదర్శి చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ పోట్రు రమేష్ (మద్దుకూరు రమేష్) కు కాంట్రాక్ట్ ఇవ్వడంతో, ఆయన కట్టుగూడెం గ్రామానికి చెందిన ఏరిదేసి భద్రయ్య(22) సహాయ నిమిత్తం తీసుకువెళ్లారు. విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా మోటార్కు సంబంధించిన వైర్ ను విద్యుత్ ట్రాన్ఫార్మర్ మీదగా విసిరివేయడంతో అకస్మాత్తుగా ఆ వైరకు విద్యుత్ ప్రవహించి షాకు గురై భద్రయ్య స్పృహ కోల్పోవడంతో హుటాహుటిన ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందాడని నిర్ధారణ చేశారు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నిర్లక్ష్యం, పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం వాళ్లనే భద్రయ్య మృతి చెందాడని వైద్యశాలలోని వస్తువులను ధ్వంసం చేస్తూ కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. సంఘటన స్థలానికి జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి చేరుకొని ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

**– విద్యుత్‌శాఖ ఏఈ వివరణ కోరగా –** గుంపెన పంచాయితీ పరిధిలో విద్యుత్ మరమ్మతులు జరుగుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వ్యవహరించి మోటర్ రిపేర్ పనులు చేయటం వల్లనే విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి చెందాడని విద్యుత్‌శాఖ ఏఈ సాయితరుణ్ తెలిపారు.



# సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు వారికి ఇవ్వడం దుర్మార్గం

**-ఎండీ.నజీర్ అహ్మద్.**
**-జిల్లా ఎఐటియుసి నూతన కార్యవర్గంలో ఇల్లందు నాయకులకు చోటు.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక కేంద్రం ఐటీసీ సారపాక ఐటీసీ ఫంక్షన్ హాల్ లో ఇటీవల ఎఐటియుసి జిల్లా మహసభ నిర్వహించారు. ఈ మహసభ లొ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా ఈ వర్గంలో ఇల్లందు నాయకులకు చోటు దక్కింది.కె సారయ్య, దేవరకొండ శంకర్, ఎండి నజీర్ అహ్మద్, బందం నాగయ్య, దాసరి రాజారామ్ కార్యదర్శులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారని వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయం విఠల్ రావుభవన్ లొ ఏర్పాటు చేసిన సమావేశంలో అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి గనుల వేలం వొద్దని, ముమ్మాటికి తెలంగాణ బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటు వారికి సింగరేణి బొగ్గు గలను అప్పచెప్పేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. తెలంగాణ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్రంతో కొట్లాడైనా సరే బొగ్గు గనులను సింగరేణికే అప్పజెప్పే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలొ 42 వేలమంది పర్మినెంట్ కార్మికులతోపాటు సుమారుగా మరో 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 40 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది అని, ఇప్పటికే 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాదించడం జరిగింది అని అన్నారు. మైనింగ్‌లో 134 సంవత్సరాల సూధీర్గ అనుభవం కలిగిన సింగరేణిని కాదని ప్రైవేటు వారికి ఇవ్వడం దుర్మార్గం అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో సింగరేణి గనులు ప్రవేటీకరణ చేయమని హామీ ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చెయాలని సింగరేణి బ్లాకులు సింగరేణి కి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కొరారు. భవిష్యత్తు లొ సింగరేణి గనుల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సిపిఐ, ఎఐటియుసి పొరాటాలు నిర్వహించనున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు జంగంపల్లి మోజేస్, బొల్లి కొమరయ్య, సూర్య ప్రకాష్, ఈర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించండి..

**-ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన రైతులు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు. బుధవారం భూ నిర్వాసిత రైతులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను గండుగులపల్లి స్వగృహంలో నిర్వహిస్తున్న ప్రజా పాలనలో కలిసి నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నారని ఆ నిర్మాణంలో భాగంగా సర్వే చేసి సంవత్సరాలు గడుస్తున్నా నష్టపరిహారం చెల్లించలేదని, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నామని, వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే వినతి పత్రంలో పేర్కొని అందజేశామన్నారు. భూ నిర్వాసితుల రైతుల సమస్యను సంబంధిత శాఖ మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా పుల్లయ్య, భూనిర్వాసిత రైతులు యాదాల వెంకన్న, చింతం నరసింహ, లాకావత్ చెన్నారావు, ఇస్లావత్ మనోజ్, శివ, పెద్దబ్బాయి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు చేసిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి నాగేంద్రబాబు బుధవారం సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామి వారి వస్త్రాలను కప్పి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణాన్ని కలియే తిరిగి, ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను సందర్శించి ఆలయ ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయాన్ని సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేసింది హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు అని తెలియజేయడంతో ఎంతో సంతోషంగా ఉందని, ఆలయం అత్యంత వైభవంగా అధునాతనం, ఆకర్షణీయంగా నిర్మాణం చేశారన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులు జీవాకళ ఉట్టిపడేలా ఉన్నాయన్నారు.ఆయన వెంట ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, హరిహర ఫౌండేషన్ సభ్యులు చల్లా రమేష్, ఎన్ఎస్ ఎస్ఐ సభ్యులు బి శ్రీధర్, సాయికిరణ్ బిఏ, అరవింద్, తదితరులున్నారు.

## పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ ల్యాబ్, మెడిషన్ స్టాక్ రిజిస్టర్లను, ఆసుపత్రిలో నోటీసు బోర్డుల ఏర్పాటు, అవగాహన బోర్డులు, రోగుల వార్డులు, ప్రసవాల గదితో పాటు ఆసుపత్రి లోపల, బయట పరిశుభ్రత నిర్వహణ తీరు పరిశీలించారు. అనంతరం ప్రసవాల నిర్వహణ, గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తనను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ దుర్గారావు , డాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పాయం రాములమ్మ కి శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి తుమ్మల

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఎమ్మెల్యే అతిథి గృహానికి విచ్చేసి పాయం రాములమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువత డ్రగ్స్ మాయలో పడొద్దు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో నినాదాలు చేస్తూ మాధకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆదేశానుసారం గ్రామాల్లో మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీ నిర్వహిస్తున్నామని, యువత తమ శక్తి యుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృధా చేసుకుంటున్నారని, ఒకసారి డ్రగ్స్ వాడినా సరే మెల్ల మెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు అంజయ్య, సర్దార్, కానిస్టేబుల్ రాంబాబు, సర్వేశ్వరరావు, కృష్ణ, నరసింహారావు, సలీం పాషా, గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం అందరి బాధ్యత...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉందేటి ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండల పరిధిలో భాగంగా పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాల ప్రాంగణంలో ఔషధ మొక్కలు: తిప్పతీగ లెమన్ గ్రాస్, మల్టీ విటమిన్, తులసి, అదేవిధంగా పూల మొక్కలు మందారం, మల్లె, గులాబి, కనకాంబరం, నిత్యవసర మొక్కలు కరివేపాకు, మారేడు, మహా వృక్ష మొక్కలు: చింత, ఉసిరి నాటామన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని, విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శంకర మహదేవన్, సునంద రెడ్డి, శాంత కుమారి, రాజ్యలక్ష్మి, బాబురావు, వెంకటేశ్వరరావు, మోతిలాల్, బాలు, వసంత, సుశీల, ప్రమీల, రాణి, సిఆర్పి శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో కల్కి సినిమా టికెట్స్ దోపిడీ అరికట్టాలి

**-ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా సినీ థియేటర్స్ నిర్వహణ**

**-అద్వాన్నంగా ఉన్న సినిమా థియేటర్స్...**

**- తెలంగాణ సర్కార్ రిలీజ్ చేసిన జీవో బేకాతర్**

**-టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అజీమ్.**

**- భద్రాచలం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్కు వినతి పత్రం అందజేత..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) -భద్రాచలంలో సినీ థియేటర్స్ యజమాన్యం నిర్వహించే ఆన్లైన్ లో టికెట్స్ విక్రయించడం పద్ధతిని రద్దు చేయాలని, బుకింగ్ ల్లో నే సినిమా టిక్కెట్లు అమ్మకాలు జరపాలని, తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ రేట్లకు మాత్రమే టికెట్లు అమ్మాలని, తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్.కె అజీమ్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ నిబంధనలకు వ్యతిరేకంగా సినిమా థియేటర్ ఓనర్లు వారికి ఇష్టం వచ్చినట్లుగా సినిమా టికెట్స్ అధిక రేట్లు పెంచి టికెట్లు అమ్ముకుంటున్నారని, సామాన్యుడు రూ 375 లు పెట్టి ఒక టిక్కెట్టు కొనుగోలు చేసి సినిమా చూడగలడా అని ప్రశ్నించారు. సామాన్యుడు తనకి ఇష్టమైన సినిమాలు చూడలేని దుస్థితి సినిమా హాల్ ఓనర్లు తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ సర్కార్ విడుదల చేసిన జీవో ప్రకారం రూ 75లు పెంచమని ఉంటే నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం థియేటర్ ఓనర్లు ఒక టిక్కెట్టు ధర రూ 375లు పెంచడం దారుణమని అన్నారు. అంతేకాకుండ ఆన్లైన్లో పెట్టి అమ్మడంతో అదనంగా రూ 30లు చెల్లించవలసి వస్తుందని ఆన్లైన్ సిస్టం రద్దు చేయాలని, ఏసి సినిమా హాల్స్ పేరుతో సామాన్య ప్రజలను దోసుకుంటున్నారని, కనీసం గాలి కూడ రాని పరిస్థితి ఉందని, పాడైపోయిన పాత సీట్లు, మీద కూర్చుంటే చేతులకు కాళ్లకు గాయాలు అవుతున్నాయని, టాయిలెట్లు పరిస్థితి దుర్వాసనతో అద్వానంగా ఉన్నాయని వర్షాకాలం సీజన్ కాబట్టి సినిమాకు వెళ్లినవారు తిరిగి వచ్చేటప్పుడు రోగాలను వెంటబెట్టుకొని వచ్చే పరిస్థితి సినిమాల ఆవరణలో కనబడుతుందన్నారు. ఈ నెల 27న రిలీజ్ కాబోతున్న కల్కి సినిమాకు భద్రాచలంలో హైదరాబాదులో ఐమాక్స్ థియేటర్లో ఉన్న రేట్ల కన్నా ఎక్కువగా రూ 375 లు పెంచడం, సామాన్యుడుపై అధిక భారం పడుతుందన్నారు. ఏజెన్సీ నిబంధనలను, ప్రభుత్వం జారీ చేసిన జీవో బేకాతర్ చేసి ప్రజల సొమ్ము దోసుకుంటున్న సినీ థియేటర్లపై అధికారులు తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ తో టిడిపి నేత ఎస్ కే అజీమ్ భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దామోదర్ కు వినతి పత్రం అందజేశారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల






మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సమ్మతి సింగారం గ్రామంలో ఇటీవల ప్రముఖ డోలు వాద్య కారుడు పద్మశ్రీ సకిని రామచంద్రయ్య మరణించారు. ఈ క్రమంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి నాగేశ్వరరావు సకిని రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సాధువు రమేష్ రెడ్డి, తుపాకుల ఎల్లగొండ స్వామి, ఎండి రసూల్, తుళ్లూరు బ్రహ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## శభాష్ ఎంపిఓ..

**– రహదారి ఆక్రమిత విస్తరణ పనులు చేపట్టడం అభినందనీయం.**

**– సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న**

పినపాక, సూర్య (మేజర్న్యూస్) -పినపాక మండల వెంకటేశ్వరావుని శభాష్ ఎంపిఓ అని సిపిఎం పార్టీ నమ్మల వెంకన్న అన్నారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో డ్రైనేజీ వరకు రహదారి ఆక్రమిత విస్తరణ పనులు చేపట్టడం వలన ప్రమాదాలు తగ్గుతాయని సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న తెలిపారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారంలో ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వరకు నిర్మాణాలు రావడంతో గతంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడే వారిని అనేకమార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆక్రమిత రహదారి విస్తరణ పనులు నిర్వహించడం అభినందనీయమని ఎంపీవోను కొనియాడారు. ఎంపీ ఓ పినపాక మండలానికి వచ్చి సంవత్సర కాలంలోనే అనేక సమస్యలను పరిష్కరించారన్నారు. గ్రామపంచాయతీలో సమస్యలు తెలపగానే ఆ ప్రాంతంలోని సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి చాలావరకు పరిష్కార మార్గం చూపారన్నారు. వలస ఆదివాసి గ్రామాల్లో సైతం ఆయన పర్యటించి తాగునీరు అందించారని కొనియాడారు. రహదారి విస్తరణ పనులు అభినందనీయమే అని కానీ ఈ విస్తరణ పనులు పారదర్శకంగా నడవాలన్నారు. కొన్నిచోట్ల ఎక్కువ కొన్ని చోట్ల తక్కువ కొలతతో జరిగితే ఖచ్చితంగా ఎంపీను ప్రశ్నిస్తామన్నారు. ప్రతి సంవత్సరం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో అనేక ప్రమాదాలు జరిగేవి అని ఎంపీవో వచ్చాక చాలా వరకు ప్రమాదాలు తగ్గాయి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు సైతం మాట్లాడుతూ రహదారి ఆక్రమిత విస్తరణ పనులను స్వాగతిస్తున్నామని తెలిపారు. డ్రైనేజీలో నీరు ఆగిపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల ఆవేదన గమనించిన ఎంపీఓ స్వయంగా రంగంలోకి దిగి మూడు రోజులుగా రోడ్లపైనే పంచాయతీ కార్మికుడిలా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న పాయం వెంకటేశ్వర్లు ప్రజల ఇబ్బందులు గమనించి రోడ్లపై బురద నీరు నిలవకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారని కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి తెలియజేశారు.



# మాదకద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలి

**– డ్రగ్స్ గంజాయి సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం**

**– డ్రగ్స్ నివారణ పై చంద్రుగొండలో అవగాహన ర్యాలీ**

చంద్రుగొండ, సూర్య (మేజర్న్యూస్) -మాదకద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఎంపీడీవో బి అశోక్ సూచించారు. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలో పంచాయతీరాజ్, పోలీస్ శాఖ, వైద్యశాఖ విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ మీదుగా ప్రధాన సెంటర్ లోని రింగ్ రోడ్డు వద్దకు చేరుకొని మానవాహారంగా ఏర్పడి డ్రగ్స్ నివారణకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామంటూ ప్రమాణం చేశారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో బి అశోక్ మాట్లాడుతూ... నేడు మాదకద్రవ్యాలైన డ్రగ్స్, గంజాయి, అలాగే పొగాకు, గుట్కా, వంటి నిషేధిత పదార్థాలను ప్రజలు తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ముఖ్యంగా నేడు యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు, అలవాటు పడి దొంగతనాలకు, మానభంగాలకు, అఘాయిత్యాలకు, ప్రయత్నిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలు ప్రవర్తనను ఎప్పటికప్పుడు గుర్తించి వారు చెడు వేసనాలకు అలవాటు కాకుండా చూసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా నిషేధిత మాదకద్రవ్యాలను, విక్రయించిన రవాణా చేసిన వెంటనే అట్టి వారి సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ కనకం తనూజా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజిద్, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్, అశోక్, శివ, హెల్త్ సూపర్వైజర్ ఇమామ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి- సిఐ ఇంద్రసేనారెడ్డి

**-అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ**

**-అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించిన విద్యార్థులు**




జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్)– అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. సమాజంలో మత్తు పదార్థాలు ప్రబలకుండా అరికట్టేందుకు యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దృఢ సంకల్పంతో ఉండాలని కోరారు. భవిష్యత్తులో మత్తు పదార్థాల ఛ్చాయాలకు వెళ్లకుండా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు మండలంలోని పాఠశాలలు,కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల పట్ల విస్తృత స్థాయి అవగాహన తరగతులు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు సేవించి జీవితాన్ని వ్యర్థం చేసుకోవద్దని కోరారు. మాదక ద్రవ్యాలు రవాణా, సేవించడం వంటి ఘటనలకు ఎవరైనా పాల్పడితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా,సేవించడం పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సాధన జూనియర్ కాలేజ్ లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ





**వైరా,తల్లాడసూర్య మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం – అక్రమ రవాణా"కు వ్యతిరేకంగా వైరా పట్టణంలో, తల్లాడలో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సి. ఐ. సాగర్ మాట్లాడుతూ యువకులు చిన్న వయసులోనే గంజాయి మాదకద్రవ్యాలను సేవించి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వలన ఆర్థికంగా నష్టపోయి ఆత్మ హత్యలకు సైతం పాల్పడుతున్నారని అన్నారు. ఎక్కడైనా ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్మినట్లు అనుమానం వస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్, తాహాసిల్దార్ శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది. పలు శాఖల అధికారులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన మాచినేని కృష్ణయ్య ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతుండగా మాజీ ఎమ్మెల్యేసండ్ర వెంకటవీరయ్య వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే లంకపల్లి గ్రామానికి చెందిన కుంభగిరి ప్రభుదాస్ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, చెక్కిలాల లక్ష్మణరావు, భూఖ్య ప్రసాద్, చిలుకూరి వెంకట్రావు, ముత్తం పురుషోత్తం,గాయం వెంకటేశ్వరరావు, తెల్లగొర్ల జనార్దన్, గొల్లమందల సూరి, మల్లికార్జునరావు తదితరులున్నారు.

## కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. పెనుబల్లి మండలం మండాల పాడు గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి అనారోగ్యాలను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది బుధవారం ఉదయం కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు.

## పల్లె దవాఖానకు కుర్చీలు అందజేత...



**చింతకాని సూర్య మెజర్ న్యూస్ :** చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దావకానలో కనీస సౌకర్యాలు లేక హాస్పిటల్కు వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడటంతో విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన పర్చగాని కుటుంబీకులు తిరుపతి రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు,ఏడుకొండలు ఆధ్వర్యంలో పల్లె దవాఖానకు కుర్చీలను వితరణ గా ఇవ్వడం జరిగింది .. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, ఏఎన్ఎం లలిత కుమారి, ఆశ వర్కర్లు భుషమ్మ ,అరుణ మరియు గ్రామస్తులు రాము, రమేష్ పాల్గొన్నారు..

# వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలి




శాసన సభ్యులు రాందాస్ నాయక్

ఘనంగా వరసిద్ధి వినాయక మందిర వార్షికోత్సవం

**వైరా.సూర్యమేజర్ :** వైరా లోని గణేష్ నగర్ లోని వరసిద్ధి వినాయక మందిరం ఏడో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్త ప్రజలకు ఆ వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఏ శుభ కార్యక్రమమైన వినాయకుని పూజ చేసిన తర్వాతనే మొదలవుతుందని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను మందిర కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని శాసనసభ్యులు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ డాక్టర్ కాపా మురళి కృష్ణ ప్రారంభించారు. ఉదయం మంగళతోరణంతో స్వామివారికి పంచామృత నవరస అభిషేకంతో అలంకరణ దివ్య దర్శనం కనులు పండుగ జరిగింది. నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ సాయి వాసవి నటరాజ బృందం వారిచే భజన కార్యక్రమం. భక్తుల మధ్య కార్యక్రమం ఆకట్టుకుంది అనంతరం లక్ష్మీ గణపతి సహిత నవగ్రహ హోమంజరిపారు. నవగ్రహ హోమంలో రంగా సత్యనారాయణ వాసవి దంపతులు పుప్పాల అనంతరామయ్య లక్ష్మీ దంపతులు పోలా వేణు దంపతులు పీటల మీద కూర్చొని హోమ%శీ% నిర్వహించారు. అన్న ప్రసాద్ కార్యక్రమంలోపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనిపూజాలు కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా దాతలకు ఘనసన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ గౌరవ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య చైర్మన్ వెంపటి రంగారావు రాజేశ్వరి సెక్రటరీ మాది నేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి సత్యం బాబు నూకల వాసు పెనుగొండ ఉపేంద్రరావు లగడపాటి బోస్ సభ్యులు పోలా వేణు రేచర్ల పుల్లయ్య మోదుగు లక్ష్మయ్య పుప్పాల వెంకటేశ్వర్లు లావణ్య మాదినేని నాగరాణి రాయపుడి వెంకటేష్ రజిని రాయల అన్నపూర్ణ గద్దెనీరజ కంభంపాటి సత్యనారాయణ కట్ల రంగారావు బొర్ర రాజశేఖర్ కట్ల సంతోష్ కట్ల శ్రీకాంత్ పిల్లల మరి శ్రీకాంత్ ఏడు నూతల శ్రీదేవి నంబురి రామారావు ఏడు నూతల రవికుమార్ మాదినేని కిషోర్ రాయిపూడి నారాయణరావు మిట్టపల్లి వెంకటరమణ నూకల ప్రసాద్ రావు తడికమల శ్రీనివాసరావు తదితరు పాల్గొని పూజలు నిర్వహించారు.

## నియోజకవర్గంలో సండ్ర సుడిగాలి పర్యటన

దశదిన ఖర్మల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చిన సండ్ర




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి పెనుబల్లి వేంసూరు మండలాలలో మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన చీపు చిన్న నారాయణ స్వామి ఇటీవల మరణించగా దశదినకర్మ లో పాల్గొని స్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా పెనుబల్లి మేంసూరు మండలాలలో జరిగిన దశదినకర్మల్లో పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సండ్రా వెంట మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్,నాగేశ్వరరావు,చీపు జగదీష్ – సత్యనారాయణ, కందుల మల్లయ్య,కాలసాని గజేంద్ర, పవన్, చందు, నిఖిల్ వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులున్నారు

# మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలి

తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎస్ ఐ బైరెడ్డి గిరిధర్ రెడ్డి




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ పివి రామకృష్ణ స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు బుధవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి మరియు మత్తు పదార్థాల వాడకం డ్రగ్స్ రవాణా నిషేధం పై గ్రామంలో విద్యార్థులు యువత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించి విద్యార్థులు యువత చే ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు ఇటీవల కాలంలో విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ కు చెడు వ్యసనాల బారిన పడి తమ జీవితాలను వారి కుటుంబాలను చిన్న భిన్నం చేసుకుంటున్నందువలన ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు డ్రగ్స్ కు మద్యపానానికి దూరంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి ఎంపీడీవో శేషాద్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వసంత పోలీస్ సిబ్బంది హరికృష్ణ సిరాజ్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుగులోత్ మోహన్ యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్ షేక్ నాగుల్ మీరా పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు



# గవర్నర్ అధికారిక పర్యటన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ వైరా వారు 2023- 24 సంవత్సరానికి గాను 475 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్ అన్నారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన అధికారిక పర్యటన మరియు చార్టర్ నైట్ కార్యక్రమంలో భాగంగా విచ్చేసి అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ క్లబ్ వైరాకు ఒక సుస్థిర స్థానం ఉన్నదని అందుకు పలువురు నేతలు లయన్స్ క్లబ్ వైరా ఏర్పడిన నాటి నుండి నుండి ఎంతో కృషి చేశారని భవిష్యత్తులో కూడా ఇదే మాదిరిగా కృషిచేసి మరింత రాణించే విధంగా పనిచేయాలని క్లబ్బు సభ్యులను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మరియు వారి సభ్యుల యొక్క సహకారంతో చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడినారు ఈ క్లబ్బుకు గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉండటం చాలా అదృష్టమని ఆయన అన్నారు, సందర్భాన్ని పురస్కరించుకొని బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థికి పెనుగొండ ఉపేంద్ర రావు సహకారంతో లాప్టాప్ ను రాయితీపై అందజేయగా డాక్టర్ కాపా మురళీకృష్ణ సహకారంతో నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందజేసినారు. దాతలు వై. రాజారావు సూతకాని జైపాల్ ఉండు శ్యాంబాబు వనమా మల్లికార్జునరావు గార్ల సహకారంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి ఖమ్మం కు చెందిన విద్యార్థినికి చదువు నిమిత్తం 5000/- రూపాయలు మూగ మరియు చెవిటి సమస్యతో బాధపడుతున్న డిగ్రీ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న మరొక విద్యార్థినికి 5000/- రూపాయలు, ముగ్గురు నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు అందజేసిన అనంతరం అతిధుల సమక్షంలో క్లబ్బు సభ్యులందరికీ పెనుగొండ ఉపేంద్రరావు సరిత దంపతులు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్,యు.శ్యాం బాబు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, చార్టర్ సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ, డాక్టర్ పెంట్యాల భాస్కరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి, జిఎస్టి కోఆర్డినేటర్ దశరథ జల్ల, తాడికొండ రాము అబ్బూరి రమేష్ చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజి నాగేశ్వరరావు, నూకల ప్రసాదు, వాసు, వై బుచ్చి రామారావు, కొల్ల రాంబాబు మిట్టపల్లి సత్యంబాబు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ళ నాగేశ్వరరావు, గద్దె నీరజ, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, రాయపూడి వెంకటేష్, నారాయణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, పులి కృష్ణార్జునరావ్, జి. రామకృష్ణ, దావులూరి నాగేశ్వరరావు, దొడ్డ జగన్, గొల్లమందల బాబు, ఐలూరి మోహన్ రెడ్డి, బండారు రామారావు, బండారు భాస్కరరావు పెనుగొండ రిషి వర్ష, జి. నాగేశ్వరరావు, సైదా తదితరులు పాల్గొనినారు.

# మాదక ద్రవ్యాలు అలవాటైతే భవిష్యత్ నాశనం - ఎస్సై వెంకటేష్



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-** యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ నాశనమవుతుందని ఎస్సై వి. వెంకటేష్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాల,సర్దార్ జమలాపురం జూనియర్ కళాశాలల విద్యార్థులు, ప్లకార్డులు చేతబట్టి స్లోగన్లతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వి. వెంకటేష్ మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవిత కాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతారన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమంతా కష్టాలు, శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు. మాదకద్రవ్యాలు సేవించిన, కల్గి ఉన్నా చట్ట ప్రకారం కోర్టు శిక్ష విధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ అలవాటుతో భవిష్యత్తు నాశనం

**డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - ఎస్సై వెంకటేష్**

**డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని పోలీసు శాఖ పిలుపునిచ్చింది. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలకు బానిసైతే భవిష్యత్తు సర్వ నాశనం అవుతుందని ఏసీపీ రఘు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు పాఠశాలలు, కళాశాలలోని యువతకి అవగాహన కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి ప్రభుత్వ కళాశాలలో ఏ. అనిత అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీ రఘు, ఎస్ ఐ కే. వెంకటేశులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ రఘు మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దురాశతో కొందరు అక్రమార్కులు మాదకద్రవ్యాల అక్రమ రవాణాలకు పాల్పడుతున్నారని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన యువత విచక్షణ కోల్పోయి నేరాలు చేయడానికైన వెనుకాడరని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటై వాటిని పొందడానికి కుటుంబాలను, ప్రజలను హింసకు గురి చేసే అవకాశం ఉందని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎస్ ఐ కే. వెంకటేష్ మాట్లాడుతూ... గంజాయి, కోకేయిన్, బ్రౌన్ షుగర్ వంటి వాటిని మాదక ద్రవ్యాలుగా పిలవబడతాయని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన కుటుంబాలు ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయారని తెలిపారు. విద్యార్థులు నేటి యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను అవగాహనతో మాదకద్రవ్యాల నిర్మూలనకు భావి భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరవింద్ బాబు, సతీష్ చంద్ర, రత్నాకర్, కేశరావు, దుర్గ, భాస్కరరావు, శేషగిరిరావు, లైబ్రేరియన్ గురవయ్య, ప్రమీల, పూజ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పంట కాలువ పూడ్చిన వారిపై చర్యలు శూన్యం.!

**చర్యలు లేకుంటే.. మిగతావారు కూడా పూడ్చే ప్రమాదం ఉంది.!స్థానిక రైతులు**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** బచ్చోడు గ్రామంలో పంట కాలువను పూడ్చిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకొని అధికారులు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డా,వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాలువను తానంచెర్ల కాలువను అనుసంధానం చేస్తూ కాలువను తవ్వారు.ఈ కాలువ బచ్చోడు గ్రామం నుండి హస్నాబాద్ మీదుగా బచ్చోడు తండా సమీపంలో కలుస్తుంది. కాగా ఈ కాలువను సుమారుగా వంద మీటర్లు దూరం వరకు కొందరు వ్యక్తులు పూడ్చి వేశారు. ఈ విషయాన్ని కొందరు స్థానిక రైతులు సంబంధిత అధికారులకు తెలిపారు, అయినా కూడా వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ పంట కాలువను తవ్విన భూముల రైతులకు అప్పటి ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించినప్పటికి కాలువను పూడ్చడం ఏంటా అని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ కాలువ ద్వారా కొందరు రైతుల పంట భూములకు దారి ఏర్పడిందని కాలువను పూడ్చడం వల్ల దారి లేకుండా పోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటే మిగతా రైతులు కూడా కాలువను పూడ్చి ప్రమాదం ఉంది కనుక ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువ పూడ్చిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, లేనియెడల కలెక్టర్ ను ఆశ్రయించాల్సి వస్తుందని స్థానిక రైతులు తెలిపారు.

# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో తాండ్ర వినోద్ రావు




**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపు**

తల్లాడ మండలం కల కోడిమ గ్రామంలో సంగీతం శ్రీనివాసరావు వారి కుమారుడు సాయిచంద్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిస్తున్న గంగాభవాని వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా పార్లమెంటు మరియు బీజేపీ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో వాటర్ ప్లాంట్ నూతనంగా నిర్మించడం చాలా సంతోషంగా ఉందాని, గ్రామంలో త్రాగునీటికి అవసరమైనా సమస్యను గుర్తించి ప్రజలకు మినరల్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకున్న సంగీతం శ్రీనివాస్ రావుని వారి కుమారుడు సాయి చంద్ ని అభినందించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా ప్రజలు,నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం ఎలాగైతే కష్టపడి పనిచేసారో అదేవిధంగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది అని స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ పని చేయాలని, ఎప్పుడు ఈ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఏ సమస్యలు ఉన్న అందరూ కలవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,బీజేపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు,జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా నాయకులు క్రిష్ణ రాథోడ్,సంగీతం సాయి చంద్,బాలాజీ నాయక్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాదె క్రిష్ణ రావు, బీజేపీ మండల నాయకులు రాయల రమేష్,యల్లాంకి సుధాకర్,శీలం పుల్లారెడ్డి, గురునాథం,చల్లా నరేష్,కలకుడిమ గ్రామ పెద్దలు దిరిసాల నరసింహారావు,వడ్డే రామారావు,మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు,గ్రామ నాయకులు తాటికొండ నాగాచారి ముదిగుండ్ల శ్రీనివాస్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతో పాటు వ్యాయామం ఎంతో అవసరం

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతోపాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహనా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పిల్లలకు వ్యాయామం క్రీడల వల్ల లభిస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు క్రీడలపై ఆసక్తి కలిగేలా సౌకర్యాలతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం చేసిందన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు పునాది లాంటి వారన్నారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వెలికి తీయాలన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో క్రీడపై ఆసక్తి ఉంటుందని, విద్యార్థుల ఆసక్తిని గుర్తెరిగి, ఆయా క్రీడల్లో వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యం గుర్తించి, వారిని తీర్చిదిద్దితే, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. ఇట్టి బాధ్యతని వ్యాయామ ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఉదయం నుండి ఆరు, ఏడు గంటలపాటు చదువు చెప్పుతారని, ఒక్క అర గంట మైదానానికి తీసుకొస్తే, వారు మానసిక ఉల్లాసం పొందుతారని, చదివింది గ్రహించగలుగుతారని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అధునాతన మినీ స్టేడియంల నిర్మాణం చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వీటిని అందుబాటులో ఉంచినట్లు, మినీ స్టేడియాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సందేహాలుంటే క్రీడా శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో 1, 2, 3 స్థానాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులను నిలపాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుండి పూర్తి సహకారం అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమంలో జిల్లాకు చెందిన క్రీడా శిక్షకులు వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామం, క్రీడలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మూర్తి, ఎం.డి. గౌస్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# బిసి వెల్ఫేర్ బాలుర సంక్షేమ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** బుధవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ స్థానిక ముస్తఫానగర్ లోని బిసి వెల్ఫేర్ బాలుర సంక్షేమ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్స్ ను ఆసాంతం పరిశీలించిన అదనపు కలెక్టర్ హాస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు, పాఠశాలలో త ం గ త ు ల ు ప్రారంభమయ్యాయా, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వివరాలను విద్యార్డుల నుంచి తెలుసుకున్నారు. హాస్టల్ లో అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అనే వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.అనంతరం హాస్టల్స్ లో స్టాఫ్ టైం టేబుల్ వివరాలను, బాయ్స్ హాస్టల్ లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

# కేసులు కొట్టివేత



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** మున్సిపల్ కార్మికులు కనీస వేతనాలు, ఇతర డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్త సమ్మె జరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ పోటీ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించడంపై ఎ.ఐ.టి.యు. సి, సి.ఐ.టి. యు, ఐ.ఎన్.టి.యుసి, ఐ.ఎఫ్.టి.యు మున్సిపల్ కార్మిక సంఘాలు వ్యతిరేకించినందుకు నాయకులు మంద వెంకటేశ్వర్లు, తుమ్మా విష్ణు వర్ధన్ రెడ్డి, సి.హెచ్.విప్లవకుమార్, జినక శ్రీను, తాళ్ళపల్లి రాములు పై నగర పాలక సంస్థ కేసు పెట్టడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. 2018 సంవత్సరంలో నాయకులపై పెట్టిన కేసు బుధవారం కొట్టివేయడం జరిగిందన్నారు. కార్మిక సంఘాల నాయకులపై పెట్టిన కేసు కోర్టులో నాయకుల తరపున వాదనలు వినింపి కేసు కొట్టివేతకు సహకరించిన లాయర్లు పొట్లపల్లి విప్లవ కుమార్, సంధ్యా లకు మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు..

# 28 నెలలోనే ఆయిల్ ఫామ్ దిగుబడి



**పామాయిల్ తోటను పరిశీలించిన ఆయిల్ ఫెడ్ అధికారులు**
**ఫైలెట్ ప్రాజెక్టుగా బొప్పెన రామారావు ఆయిల్ ఫామ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో ఆయిల్ ఫ్రైడ్ అధికారులు పర్యటించారు. పెనుబల్లి మండలనం టేకులపల్లి గ్రామంలోని బొప్పన రామారావు పామాయిల్ తోటను ఖమ్మం జిల్లా అధికారి భారతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి బాలకృష్ణులు పరిశీలించి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నారు. కల్లూరుకు చెందిన బొప్పెన రామారావు అనే రైతు టేకులపల్లి గ్రామంలో 22 ఎకరాలు పామాయిల్ తోటని సాగు చేశాడు. సాధారణ పద్ధతిలోనే ఆయిల్ఫ్రెడ్ అధికారుల సూచనలను సలహాలతో సాగు చేసి 28 నెలలోనే మొదటి దిగుమతిని సాధించాడు. సాధారణంగా పామాయిల్ 36 నెలలకు దిగుబడి వస్తుంది. సంవత్సరం ముందుగానే రైతు రామారావు మొదటి క్రాఫ్ దిగుబడి సాధించడంతో ఆయిల్ఫ్రెడ్ అధికారులు ఆ రైతు పామాయిల్ సాగు పద్ధతిని పరిశీలించి పైలెట్ ప్రాజెక్టుగా స్వీకరించారు.

# పోయాం మోసం

**మహిళలే టార్గెట్**
**ఉచితంగా వచ్చే వాటికి రూ.60 చెల్లించి**
**మోసపోయిన మహిళలు**
**మండలంలో దిగిన ముఠా**
**దర్జాగా వ్యాపారం**
**నంబర్ లేని వాహనాలతో తిరుగుతున్న ముఠా**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మోసం,ఘరానా మోసం, అమాయక మహిళలే లక్ష్యంగా ఈ ముఠా ఉచితంగా అందేవాటిని రూ.60కి అంటగట్టి అక్కడి నుండి ఉడాయిస్తుంది.కేజి రూ.60 అంటే ఒక బస్తాకి 25 కేజీల చొప్పున రూ.1500 దండుకుని జారుకుంటున్నారు. 1500 కు కొన్న బస్తాని ఇంట్లోకి తీసుకెళ్ళిన మహిళామణులు అతృతగా విప్పటం,ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టి తలలు పట్టుకుంటున్నారు. తక్షణమే తేరుకుని పెనిమిటికి అసలు విషయం తెలపటం,ఆవేశంతో ఇంటికి వచ్చిన పెనిమిటి గల్లీ,గల్లీ చుట్టి రావటం,సదరు ముఠా ఆచూకి దొరకక పోవటంతో కొంచెం సేపు బాదపడి సర్దుకుపోతున్నారు.ఇలా తమ వద్ద సరకు కొని మోసపోయిన వారు బయటకు చెప్పకపోవటంతో ఇదే అదునుగా భావిస్తున్న ముఠా తమ కార్యకలాపాలను యదేశ్చగా సాగిస్తూ లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ ముఠాలో మహిళలు కూడా ఉన్నట్లు సమాచారం.వివరాల్లోకి వెళ్ళితే సత్తుపల్లి మండలంలో సన్న బియ్యం పేరు చెప్పి రేషన్ బియ్యాన్ని అందగా ప్యాక్ చేసి వ్యాపారం చేస్తుంది ఓ ముఠా.సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో నాలుగు ద్విచక్ర వాహనాలలో వచ్చిన ఈ ముఠా సభ్యులు ఒక్కో ద్విచక్ర వాహనంపై కింటా నుండి రెండు క్వింటాళ్ళ బియ్యం బస్తాలతో వచ్చారని,మొదట సన్న బియ్యం బస్తా నుండి బియ్యాన్ని తీసి చూపుతున్నారని రూ.1600 వందలు రేటు చెప్పటంతో బేరం అడగ్గా ఇవి సోనామసూరి బియ్యం అని,తాము స్వతహాగా రైతులమని,దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా మేమే ఇంటింటికి తిరిగి వ్యాపారం చేస్తున్నామని, మాకు ఒక బస్తా అమ్మితే ఖర్చులు పోనూ రూ.100 నుండి రూ.200 లాభం వస్తాయని,మంచి బియ్యం అందించామనే తృప్తి ఉంటుందని,కుటుంబం అన్నం తినేటప్పుడు మా పేరు చెప్పుకుంటే ఓ రైతుగా అదే పదివేలని మాటలతో బురిడి కొట్టించారని బాదితులు తెలిపారు. ఒక బస్తాలో ఉన్న బియ్యం చూడటంతో సన్నగా ,తెల్లగా ఉండటం,రైతులమని వారు చెప్పటంతో నమ్మకం కుదిరి తీసుకున్నామని, తరువాత బస్తాను ఓపెన్ చెయ్యగా వారు చూపిన బియ్యానికి బదులు కోటా(రేషన్ ) బియ్యం దర్శనమిచ్చాయని,తీరా బయటకు వెళ్ళి చూడగా అప్పటికే వారు అక్కడి నుండి వెళ్ళిపోయారని, పట్టణంలో ప్రతి వీదిని జల్లెడ పట్టినా వారి ఆచూకి లేదని, వారు వేసుకు వచ్చిన స్కూటీలకు నంబర్ ప్లేట్లు లేవని బాదితులు తెలుపుతున్నారు.సన్న బియ్యం అనటంతో భారీగానే కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది..తక్కువ రేటుకు సోనామసూరి అనటంతో మహిళా మణులు డిబ్బీలలో,పోపు డబ్బాలలో దాచుకున్న డబ్బులు తీసిమరీ కొన్నట్లు సమాచారం.ఒక్కొక్కళ్ళు రెండు నుండి నాలుగు బస్తాల వరకు కొని మోసపొయ్యారు.ఈ ముఠాలోని మహిళలు ముందుగా స్కూటిపై గల్లీలు చుట్టి ఏ గల్లీలో మహిళా మణులు బైటాయించారు.ఎక్కడ మగవారి సంచారం లేదు తదితరాలు చూసి సిగ్నల్ ఇవ్వగానే మిగిలిన వారు వారి పనిని కానిస్తున్నారు.రూపాయి పెట్టి కొనని బియ్యాన్ని రూ.60 కొని లబో,దిబోంమటున్నారు మహిళలు.ఇటువంటి వారిపై నిఘా పెట్టి,అమయాక ప్రజలను మోసం చేస్తున్న ముఠా ఆట కట్టించాలని బాదుతులు పోలీసు వారిని కోరుతున్నారు.తస్మాత్ జాగ్రత్త ప్రజలారా అందరూ మోసగాళ్ళే.మోసపోకండి బాదితులుగా మారకండి.

# మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ముదిగొండ పీహెచ్సిలో అవగాహన



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:** లిమండల కేంద్రమైన ముదిగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో( పి హెచ్ సి) అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డాక్టర్ అరుణాదేవి ఆధ్వర్యంలో ప్రాథమిక అరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి బుధవారం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణా దేవి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి నవ సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్







**ఖమ్మం, (సూర్య బ్యూరో):** యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కారించుకొని బుధవారం సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని, అది చాప క్రింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తత చాలా కీలకమని అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని ఆయన అన్నారు. మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని ఆయన తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. గడచిన ఆరేళ్ళలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి రూ. 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజిస్ట్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదకద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా, కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసీపీ అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్.హెచ్.ఓ. ల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్య పరుస్తూ అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి , అడిషనల్ డీసీపీ లా%ు%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు భాను ప్రకాశ్ , శ్రీహరి, రమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

**మధిర సిఐ మధు, పట్టణ ఎస్ఐ సంధ్య**







**మధిర, సూర్య మేజర్ న్యూస్:** డ్రగ్స్, గంజాయి రహిత సమాజాన్ని నిర్మించాలని మధిర సీఐ మధు అన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పోలీసులుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయొచ్చునన్నారు. బుధవారం అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూల దినోత్సవం సందర్భంగా షేర్ చేయూత మత్తు పదార్థాల బానిసల పునరావాస కేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ కారణంగా కుటుంబాలు, సమాజం నాశనం అవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీస్ అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ బానిసలను కౌన్సిలింగ్ ద్వారా వాటి నుంచి విముక్తి చేయవచ్చని తెలిపారు. డ్రగ్స్ కట్టడికి పోలీస్ డిపార్ట్మెంట్ అన్ని చర్యలు తీసుకుంటున్నదని సీఐ తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో డ్రగ్స్ రవాణాను అడ్డుకుంటున్నట్టు చెప్పారు. పట్టణ ఎస్సై సంధ్య మాట్లాడుతూ మత్తు పదార్దాలకు బానిసలైతే కుటుంబాలు చిన్నాభిన్నమై, ఆర్థికంగా నష్టపోతారన్నారు. సమాజంలో చిన్నచూపు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారని తెలిపారు. మరొక అతిధి దెందుకూరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ వ్యసనాలకు బానిస కాకుండా మందు మాని వెళ్లిన తర్వాత అదే పట్టుదలతో ఉండి సమాజంలో గౌరవంగా జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రములో ఎక్సజ్ సబ్ ఎస్సై జనార్దన్ రెడ్డి, డాక్టర్ ప్రాణహిత్ రెడ్డి, లంకా కొండయ్య,నిస్సిహారాణి,, వెంకట్, మాధవరపు నాగేశ్వరావు ఆఫీస్ సిబ్బంది మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# హోటళ్ళు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలి



అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ తో కలిసి వైరా రోడ్ లోని స్పందన ఫుడ్ పాలెస్, కోణార్క్ రెస్టారెంట్, పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ ప్రియలక్ష్మి బేకరీ %ు% జనరల్ స్టోర్స్ ల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కిచెన్, కిచెన్ పరిసరాలు, సరుకులు, ఫ్రిడ్జ్ లలో నిల్వ పదార్థాలు పరిశీలించారు. ఆహార పదార్థాల ప్యాక్ లపై కాలపరిమితి ని పరిశీలించారు. రెస్టారెంట్ లో వాడే ప్రతి ప్యాక్ కి తయారీ, కాలపరిమితి నమోదు ఉండాలని, కాలపరిమితి దాటిన పదార్థాలు వాడరాదని అన్నారు. కిచెన్ లో పనిచేసే వారందరు శుభ్రంగా వుండేలా, చేతులకు, తలకు మాస్క్ లు ధరించేల చూడాలన్నారు. రుచి కొరకు హానికర రసాయనాలు వాడి, ప్రజల ఆరోగ్యం దెబ్బతినెలా ఉంటే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. వినియోగదారులకు పరిశుభ్రమైన, హై జెనిక్ ఆహార పదార్థాలు అందజేయాలన్నారు. కిరాణా జనరల్ స్టోర్స్ లో ప్రతి ప్యాకింగ్ పై తయారు, కాలపరిమితి తేదీలు, తయారీదారు, గరిష్ట అమ్మకం ధర ఉండాలన్నారు. కల్తీ వస్తువులు అమ్మరాదని, వినియోగదారులకు నష్టం కలిగించే చర్యలు చేస్తే, కఠిన చర్యలుంటాయని ఆయన అన్నారు. తహశీల్దార్లు హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా షాపుల తనిఖీలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ఆర్ఐ లు రమేష్, రవి, అధికారులు తదితరులు ఉన్నారు.





# ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




**సూర్య, ఖమ్మం అర్బన్ మేజర్ న్యూస్ :** విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో బుధవారం నిర్వహించిన పై ఇన్ఫోకామ్ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత ఆర్థిక మాణ్యంలో కూడా ప్రాంగణ నియామకాలు చేపట్టడం, వాటిలో తమ విద్యార్థులు ప్రతిభను చాటటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని వారికి దిశనిర్దేశ్యం చేసారు. ఐటి సర్వీసెస్ మరియు ఐటి ప్రోవైడర్ కంపెనీ అయిన పై ఇన్ఫోకామ్ సంస్థలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలప్పర్ ఉద్యోగానికి జరిగిన ప్రాంగణ నియామకాలలో 185 మంది విద్యార్థులు పాల్గొనగా 68 మంది మౌకిక పరీక్షకు అర్హత సాధించారు. వీరిలో చివరి దశలో 7గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఇవే కాకుండా గురువారం గాయత్రి బ్యాంక్ సైతం తమ కళాశాలలో క్లర్క్ మరియు క్యాషియర్ ఉద్యోగాలకు మేనేజ్మెంట్ విద్యార్థులకు నియామకాలను చెపడుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. పై ఇన్ ఫోకామ్ సంస్థకు అర్హత సాధించిన విద్యార్థులకు 3 నెలలు శిక్షణను ఇప్పిస్తారని ఈ సమయంలో వారికి నెలకు 20,000 రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాఎ జి. రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం వార్షిక ఆధాయంగా 6.5 లక్షల నుండి 9 లక్షల వరకు అందుతుందని వారు తెలియచేసారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 430 పైచిలుకు ఉద్యోగాలను కల్పించామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పై ఇన్ ఫోకామ్ హెచ్.ఆర్. డైరెక్టర్ విజయ్ జైస్వాల్, హెచ్.ఆర్. మేనేజర్ పియూష్ తివారి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలాన్ని గోదావరి ముంపునుండి రక్షించండి

**-శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి..**
**-కరకట్ట స్లూఈజ్ లను మరమ్మత్తులు చేయించాలి.**
**-వరద నీటిని తోడెందుకు పెద్ద మోటార్లు ఏర్పాటు చేయాలి..**
**-సిపిఎం భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు..**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం బృందం కరకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయ్యింది అంటే గోదావరి వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వానికి అధికారులకు పరిపాటే అయినప్పటికీ నేడు కొత్తగూడెం కేంద్రంలో జిల్లా మంత్రులు పర్యటన సందర్భంగా గోదావరి వరదల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రకటన చేయాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్ట పొడిగింపు నిధులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడ కొనసాగించడాన్ని అభినందిస్తూనే నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న పాత కరకట్టను ఎత్తు పెంచి దాన్ని పొడిగించాలని పూర్తిస్థాయిలో కరకట్టను పటిష్ట పరచాలన్నారు. ప్రతి సంవత్సరం కరకట్ట స్లూ ఈజ్ లు లీక్ కావడంతో పట్టణంలోకి గోదావరి నీరు రావటం తో కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, మరోపక్క పట్టణంలోని డ్రైనేజీ నీటితో కొన్ని ప్రాంతాలు ముంపు గురవుతున్నాయని ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు స్లో ఇస్ లు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి స్లూ ఈజ్ ల వద్ద భారీ మోటార్లను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వరద ముంపుకు గురవుతున్న కొత్త కాలనీ ముంపు కుటుంబాలకు గత సంవత్సరం ప్రభుత్వం, అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి నేటి వరకు వారికి ఇవ్వలేదని వెంటనే వారికి కేటాయించిన ఇండ్లు వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టంగా అంచనా వేయాలని, కరకట్ట పొడిగించేందుకు ఆంధ్ర భూభాగం సంబంధించిన సమస్య పరిష్కారానికి, ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు జిల్లా మంత్రులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అన్ని అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపు జరిగే గోదావరి వరద సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రులు నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ , సీనియర్ నాయకులు బిబిజి తిలక్, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ప్రైవేట్ కన్వే యన్స్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**– కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఎఐటియుసి ఆద్వర్యంలో సిఎండికి వినతి**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి ప్రైవేట్ కన్వెయన్స్ డ్రైవర్ల వేతనాలను జీవో ప్రకారం పూర్తి వేతనాలు చెల్లించాలని సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బలరాంని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఎఐటియుసి నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ సింగరేణిభవన్‌లో నాయకులు సింగరేణి చైర్మన్‌ను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం పిఎఫ్ పెండింగ్ డబ్బులను డ్రైవర్ల ఖాతాలలోనే జమ చేయాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలని, అదనపు పని గంటలకు అదనపు వేతనం చెల్లించాలని తదితర సమస్యల గురించి వివరించారు. కన్వెయన్స్ డ్రైవర్ల పెండింగ్ సీఎంపీఎఫ్ డబ్బులతో పాటు ఇతర సమస్యలను తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కే.రాజకుమార్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బుర్ర తిరుపతిగౌడ్, ఎండి.అక్బర్‌ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన డిఈఓ



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ దినోత్సవ ర్యాలీని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరచారి బుధవారం కొమ్ముగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్ముగూడెం సెంటర్‌లో మానవహారం నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులచే డ్రగ్స్ నివారణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, గ్రామస్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి వారి భవిష్యత్‌ను మంచిమార్గంలో పెట్టుకోవాలన్నారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.మాధవరావు విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఎస్‌కె.సైదులు, ఉపాధ్యాయులు రవీంద్రకుమార్, అరుణ, సత్యశ్రీదేవి, కామేశ్వరి, శారద, సుభద్ర, పద్మ, మౌలాబి, పిడి రాము, అర్జున్, దుర్గ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

**– రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**
**– ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు**
**– కలెక్టరేట్ ముందు ఐఎఫ్టియు ధర్నా**






కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు ఆద్వర్యంలో డిమాండ్ చేశారు. బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, గౌని నాగేశ్వరావులు పాల్గొని మాట్లాడారు. బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రాగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తామని బరితెగించి ప్రకటించడాన్ని కార్మిక వర్గం ప్రతికటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం27,000గా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి గ్రామపంచాయతీ, మున్సిపల్, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్, ఆశ, అంగన్వాడి, మిడ్ డే మీల్స్, యూనివర్సిటీ, డిగ్రీ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం27వేల రూపాయలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 6 నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. హమాలి, ఆటో, మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే 20లక్షలు, సహజ మరణానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు మెమోరండం సమర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్, కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు నాయకులు యాసారపు వెంకన్న, డి.మోహన్‌రావు, బి.వెంకటమ్మ, తొగర సామెల్, పందిర్లపల్లి వీరన్న, గడ్డం నాగేష్, రామిశెట్టి నరసింహారావు, ఆదెర్ల అంజయ్య, ఆర్.మోహన్‌రావు, కొండ్రు శైలజ, యర్నం శ్రీను, మంకెన వెంకటేశ్వర్లు, సోమ వినోద, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు వెంటనే లబ్ధిదారుల ఎకౌంట్లో వేయాలి

**-సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్..**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు లబ్ధిదారులకు వెంటనే వారి వారి ఎకౌంటు లో వేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎనిమిదవ వార్డు మనుభూతుల చెరువు కాలనీలో రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా వృద్ధాప్య వితంతు వికలాంగులు మరియు ఒంటరి మహిళ పింఛన్లు లబ్ధిదారులకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఏప్రిల్, మే రెండు నెలల పింఛన్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తక్షణమే ఆసరా పింఛన్లు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల లో భాగంగా ఆసరా పింఛన్లను రూ 4000లకు పెంచి అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు జీ .లక్ష్మణ్, పార్టీ సభ్యులు చిట్టెమ్మ ,సక్కుబాయి, బాయమ్మ, సీనమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులకు రైతుబంధు అందేనా ?





**- వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న రైతులు.**
**- ప్రకటనలతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం.**
**- వ్యవసాయ పెట్టుబడులకు అప్పుల కోసం రైతులు అగచాట్లు.**

కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి ఖర్చులు కోసం రైతుబంధు పథకం అమలు చేస్తూ రెండు సీజన్లకు డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేసేది భూమి ఉంటే చాలు రైతు బంధు డబ్బులు అకౌంట్ లో వేసేది. అవి రైతులకు పెట్టుబడి ఖర్చులకు చాలా అండగా ఉపయోగపడేవి వర్షాకాల సీజన్ యాసంగి సీజన్లకు కలిపి పదివేల రూపాయలు జమ చేసేవారు ఈ పథకం రైతులలో చాలా మార్పు తీసుకొచ్చింది ఈ పథకం అమలుతో వ్యవసాయం లో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని చెప్పుకోవచ్చు పెట్టుబడి రేట్లు గణనీయంగా పెరిగినప్పటికీ రైతుబంధు అండతో అప్పుల కోసం పడే ఆగచాట్లకు స్వస్తి పలికారు తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పథకంలో పలు మార్పు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగానే.. సాగు చేసే భూమికి మాత్రమే రైతు బంధు ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది అదే విధంగా రైతు బంధుకు పరిమితి విధించాలని కూడా చూస్తోంది. గత ప్రభుత్వం ఎంత భూమి ఉన్నా.. అంత భూమికి రైతు బంధు జమ చేసింది. ఈసారి ఐదేకరాల లోపు లేదా పదేకరాల లోపు మాత్రమే రైతు బంధు వేస్తామని లేదా పాత విధానం ప్రకారమే రైతు బంధు పంపిణీ చేస్తామని చేస్తున్న పత్రికా ప్రకటనలో స్పష్టత కొరవడిందని ప్రజలు రైతులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు ఈ ఖరీఫ్ సీజను పూర్తయ్యే నాటికి రైతుబంధు నిధులు చేతికి వస్తాయా లేదా అని మానసిక ఆందోళనకు గురవుతున్నారు ఇదే కొనసాగితే వ్యవసాయ రంగంపై నీళ్లు నీడలు కమ్ముకునే పరిస్థితి ఉందని మేధావులు మండల ప్రముఖులు ఆరోపిస్తున్నారు

**- పాయం అచ్చయ్య రైతు**

నేను 5 ఎకరాలు వ్యవసాయం చేస్తున్నాను పత్తి వరి పండిస్తాను ప్రతి సంవత్సరం జూన్ జూలై నెలనెలలోనే రైతుబంధు నా ఖాతాలోజమైతే వ్యవసాయ పనులకు వాటితో అప్పులు తీయకుండా ఉపయోగించి ఉన్నాను ప్రస్తుతం అవి వస్తాయో రావు అనే ఆందోళన వ్యక్తం అవుతుంది ఈ సీజన్ వ్యవసాయానికి బయట అప్పులు కూడా పుట్టడం లేదు అధిక వడ్డీలు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వం దయ తలచి రైతుబంధు ఇవ్వాలని కోరుతున్నాం.

**-చంద నరసింహారావు రైతు.**

రైతు బంధు ప్రతి సంవత్సరం జూన్ జూలై నెలలో ఖాతాలో జమ చేసేవారు మాకు ట్రాక్టర్ ఎరువులు పురుగుమందులకు ఉపయోగపడేవి వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు పెరిగినందుకు రైతుబంధు డబ్బులు ఎంతగానో ఉపయోగపడేవి ఈసారి రైతుబంధు ఊసే లేదు ప్రభుత్వం ఎన్నడు జమ చేస్తారో అర్థం కాక ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నాం ప్రభుత్వం రైతుబంధు నిధులు జమ చేయాలని కోరుతున్నాం.

**- కొమరం కాంతారావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.**

రైతుబంధు నిధులు రైతులకు ఖరీఫ్ సీజన్లో ఎంతగానో ఉపయోగపడేవి ప్రతి సంవత్సరం తొలకరి నాటికి ఖాతాలో జమైతే వ్యవసాయ పనులకు ఉపయోగించేవారు. ప్రస్తుతం వాటిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయట్లేదు ఈ సీజన్ పూర్తయ్యే నాటికి అందుతాయో లేదో అని ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే విడుదల చేసి రైతులను అధిక వడ్డీల నుంచి విముక్తి చేసేలా పెట్టుబడి కి రైతుబంధు డబ్బులు విడుదల చేయాలని కోరుతున్నాం.

## చేతన మీసేవ ఆధ్వర్యంలో కాపుల గోపి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ఆనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన భద్రాచల పట్టణ ఏఎంసీ కాలనీకి చెందిన కాపుల గోపి కుటుంబానికి చేతన మీ సేవ నిర్వాహకులు భూక్య రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని వితరణ గా అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ కుమార్ మాట్లాడుతూ మాలమహానాడు జిల్లానాయకు లు గా పనిచేసి న కాపుల గోపి అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధకరమన్నారు. ఒక మనిషి ఆయుషు ఆ భగవంతుడి చేతిలో ఉంటుందని, వయస్సు పెరిగిన కొద్ది మనిషి మరణానికి దగ్గరగా ఉంటాడని, మన బ్రతుకు దినములను లెక్కపెట్టలేమని, మనుషులు ఎప్పటికైనా ఈ లోకాన్ని విడసి పోవాల్సిన వారేనని, భూమి మీదమనిషి ప్రాణంతో ఉండి జీవించినంత కాలం కష్టాలు వస్తు పోతూ ఉంటాయని, ఎదుట మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు సాటి మనిషిగా మనకు తోచిన సహాయం చేస్తే ఆ దేవుని సహాయం మన కుటుంబాలకు ఉంటుందని, ఈర్ష్య య ,అసూయ,రాగ ద్వేషాలు లేకుండ ప్రతి మనిషి కలిసిమెలిసి ఈ సమాజంలో బ్రతకాలని ,ఇది భగవంతుడు చూపించిన మార్గమన్నారు. కనుక ప్రతి ఒక్కరు సేవా భావాన్ని వలవర్చుకోవాలని సేవా గుణం కలిగి నిరుపేదలకు వృద్ధులకు వికలాంగులకు అనాధలకు ఇలాంటి వారికి మనకు తోచిన సహాయాన్ని అందిస్తే భగవంతుని ఆశీర్వాదము ఉంటుందన్నారు. మథర్ తెరిస్సా వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ కుమార్ భూక్య తో కలిసి వారి కుటుంబసభ్యులకు అందజేసి తన కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ ,కొప్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చింతా స్వరాజ్య రావు మృతి -సిపిఐ నాయకుల సంతాపం

**-ఆయన మరణం బాధాకరమన్న-భాగం హేమంతరావు**
**-తుది శ్వాస వరకు పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేసారు -సాబీర్ పాషా**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- జూలూరుపాడు మండలంలోని ప్రతి ఒక్కరికి సుపరిచితులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా స్వరాజ్యరావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. చింతా స్వరాజ్యరావు అకాల మరణం పట్ల సిపిఐ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ పార్టీ కోసం నిర్విరామంగా పనిచేసిన స్వరాజ్యరావు ను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు నిర్మించాలన్నారు. ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. చింత స్వరాజరావు పార్థివ దేహానికి ఖమ్మం, భద్రాద్రి జిల్లా ల కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాజ్యరావు జూలూరుపాడు మండలంలో రెండు దశాబ్దాలుగా పార్టీ నిర్మాణం కోసం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటాలు నిర్వహించారని తెలిపారు. తుది శ్వాస వరకు ఎర్రజెండా తోనే పయనం కొనసాగించారని, ఈ తరుణంలో అనేక ఇబ్బందులు ఎదురైనా నిరంతరం ప్రజా ఉద్యమాలలోనే ప్రజల పక్షానే ఉన్నారని పార్టీ సిద్ధాంతాల పట్ల నిజాయితీ గల రాజకీయాలు నిర్వర్తించారని అన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని, అయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వైరాడివిజన్ కార్యదర్శి ఎర్ర బాబు, సిపిఐ రైతు సంఘం జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం,ముత్యాల విశ్వనాథం,చంద్ర నరేంద్ర కుమార్, నరాటి ప్రసాద్, రావులపల్లి రవికుమార్,చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, చారుగుండ్ల నాగయ్య, గుండె పిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి మధు, ఎస్కె నాగుల్ మీరా,గుడిమెట్ల సీతయ్య,బెజవాడ సీతయ్య,కిలారిముత్యాలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండండి- డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) -మండలంలోని వేపల గడ్డలో గల అబ్దుల్ కలాం కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసువారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి రవాణాలను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో రాష్ట్రంలో మన జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు, ఎంతోమంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువతీ యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువుల మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. డ్రగ్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్ వెంకటేశ్వర్లు, త్రీటౌన్ సీఐ శివప్రసాద్,ఎస్ఐ జుబేదా బేగం, పోలీస్ సిబ్బంది, ప్రిన్సిపల్ టీ దయాకర్, విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాదకద్రవ్య దినోత్సవ వేడుకలు

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - మాదకద్రవ్యాల నిరోధించడానికి పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని ఈ బయ్యారం సీఐ కరుణాకర్ తెలియజేశారు. బుధవారం సాయంత్రం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని, డ్రగ్స్ విష ప్రయోగం లాంటిదని, కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. డ్రగ్స్ సప్లై చేస్తున్న సంఘ విద్రోహ శక్తులు చేతిలో యువత జీవితాలు చిన్నభిన్నమవుతున్నాయని, తెలిసి తెలియని వయసులో పిల్లలు డ్రగ్స్ తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కొందరు కావాలని తమ అక్రమ ఆదాయం కోసం పిల్లలకు యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారన్నారు. దేశాన్ని బలహీన పరచడానికి దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగా కూడా డ్రగ్సను చూడొచ్చునని, అందుకే రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉందని అన్నారు. మాదకద్రవ్యాలు నిరోధానికి కేవలం పోలీస్ ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రజలు కూడా సహకారం అందించాలన్నారు. ప్రజలు కమిటీలు వేసుకుని ఎక్కడికక్కడ సమాచారం అందిస్తే డ్రగ్స్ అరికట్టడం కష్టమేమీ కాదన్నారు.



# బొగ్గు గనుల వేలం ఆపాలని ర్యాలీ నిర్వహించిన సిపిఎం



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను వేలం వేయబోవడాన్ని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని స్థానిక ఏలూరి భవన్ నుంచి జగదంబ సెంటర్ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దూకుడు పెంచి నేషనల్ మానిటైజేషన్ పేరు తో దేశంలోని ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్రం ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టనుందని, అందులో భాగంగానే 28,747 కోట్ల రూపాయల విలువైన బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించడం సమంజసం కాదని ఆయన అన్నారు. గత 15 ఏళ్లలో మోడీ ప్రభుత్వం సుమారు 200 బొగ్గు బావులను ప్రైవేటు సంస్థలకు కట్ట పెట్టిందని, దీని ఫలితంగా ఇప్పుడు జరుగుతున్న వేలం దేశవ్యాప్తంగా పదో విడతలో 61 బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి నుంచి 8 మంది శాసనసభ్యులు ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు ఉండి కూడా తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ వ్యక్తి అయి ఉండి కూడా నోరు మెదపకపోడం విచారకరమన్నారు.కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా అయిన కిషన్ రెడ్డి స్థానిక తెలంగాణ వారైనప్పటికిని తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనులను వేలంపాటకు హైదరాబాద్ ను వేదిక చేసుకుని వేలం వేసే ప్రక్రియను ప్రారంభించారని తద్వారా సింగరేణి సంస్థ ను దివాలా తీసే విధంగా మన బొగ్గుబ్లాకులను వేలంపాట వేయడం బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు తీవ్ర ద్రోహం చేస్తుందన్నారు.ప్రస్తుతం 40 వేల మంది పర్మనెంట్ కార్మికులు, 26వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణిలో ఉపాధి పొందుతున్నటువంటి నేపథ్యంలో బొగ్గు గనులన్నీ వేలంపాట ద్వారా ప్రైవేట్ వాళ్లకి ఇచ్చేసిన తర్వాత బొగ్గు గనులలో సింగరేణికి మిగిలేది ఏముంటదని,సంస్థ మూతపడడం తప్ప ఏమీ ఉండదనేటువంటిది నగ్నసత్యంఅన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కోల్ మైన్స్ చట్టాన్ని మినరల్స్ అండ్ మైనింగ్ డెవలప్మెంట్ రెగ్యులరేషన్ చట్టాలకు సవరణ చేసిందని,ప్రైవేట్ సంస్థలకు అనుకూలమైన విధంగా ఈ మార్పును ఆనాడు పార్లమెంట్లో తీసుకొచ్చినటువంటి క్రమంలో దాన్ని నాడు బిఆర్ఎస్ కూడా సమర్ధించిందన్నారు.ప్రస్తుతం సింగరేణిలోనీ 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడుగంటుతున్నాయిని,కొత్త బ్లాకులు తవ్వకాలు ప్రారంభించాలి కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎందుకు అనుమతించడం లేదో తెలపాలన్నారు.వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టాలని ప్రయత్నం చేయడం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.వేలంపాట ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనడం ఆశ్చర్యకరంగా ఉందని, ఇది వేలంపాట ప్రక్రియను ఆమోదించడమే నని తెలిపారు. గతంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించిన మరో రెండు బ్లాక్లలను ఇప్పటికీ తవ్వకాలు ప్రారంభం కాలేదని, అందువల్ల శ్రావణపల్లి బ్లాకుతో పాటు ఆ రెండు బ్లాకులను కూడా తక్షణం సింగరేణికే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం పై ఒత్తిడి తేవాలని,అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర శాసనసభలు తీర్మానం చేయాలని ఆయన అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను సమాయత్తం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అబ్దుల్ నబీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కాంతమ్మ, అబ్బాస్, జనార్ధన రాజు, రాజమౌళి, నాగరాజు, మహిమూద్, సర్వన్, కుమార్, హుస్సేన్, రాజు, సత్యనారాయణ కోరి,వెంకన్న పాష, రాందాస్, భద్రు, కోటేశ్వరరావు, వెంకన్న, నల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన ఆదివాసీ నాయకులు





కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఆదివాసి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జాతియ ఆదివాసి సంఘాల జేఏసీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొర పేర్కొంటూ భద్రాది కొత్తగూడెం జిల్లా పూర్తి ఆదివాసి జిల్లా అని, మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో రోడ్లు, మౌలిక సదుపాయలు కల్పించే విధంగా కృషి చేయాలని, ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో వైద్య సదుపాయాలు త్వరితగతిన అందే విధంగా ఉండాలని, జిల్లాలో అనేకమైనటువంటి పోడు సంబంధిత భూ సమస్యలు ఉన్నాయని వాటన్నిటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను, చందా నాగేశ్వరరావు, కరకగూడెం మండల అధ్యక్షులు గొగ్గల రవి, వజ్జ మహేష్, కిన్నెర వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గొత్తి కోయ గ్రామం బూసరాయిలో హెల్త్ క్యాంప్



## -మండల పరిషత్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిదిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల మారుమూల అటవీ ప్రాంతంలో గొత్తెకోయలు జీవించే బూసరాయి గ్రామంలో మండల పంచాయతీ అధికారి, ఇన్చార్జ్ ఎంపీడీవో బత్తిన శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రేవంత్ ఆధ్వర్యంలో పారిశుద్ద కార్యక్రమాలు అలాగే వైద్యశిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అక్కడ జీవించే గొత్తెకోయలకు పరిసరాలు పరిశుభ్రత ఆరోగ్య భద్రత అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగర్తల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మండలపరిషత్ అధికారి బత్తిన శ్రీనివాస్, వైద్యాధికారి రేవంత్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి సోకితే కాళ్లు వాపు ఇన్ఫెక్షన్లు తరచుగా సంభవిస్తాయని పెరుగుదలలో జాప్యం దృష్టి సమస్యలు స్ట్రోక్ తీవ్రమైన చాతనొప్పి అవయవ నష్టం అందత్వం హితశయురాలు ఇలాంటి లక్షణాలు వస్తాయని వీటికి మందులు వాడటం ద్వారా నివారించవచ్చునని తెలిపారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యాధికారి ని సంప్రదించాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రెండు రోజుల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామాలలో సికిల్ సెల్ అనేమియా గురించి విస్తృతమైన అవగాహన టామ్ టామ్ ద్వారా ప్రచారం ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలిసే విధంగా పూర్తిగా ప్రజలను చైతన్యవంతం చేయడానికి పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు కొండ్రు మంజు భార్గవి, వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య, టేకులపల్లి సిఐ సురేష్, ఎస్ ఐ రతీష్, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు సతీష్, జీవన్, రమేష్,ఆశా వర్కర్లు సిహెచ్ఓ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు.హ్యాబి టేషన్లోని, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి మొక్కలు నాటడం అలవర్చుకోవాలి.

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- విద్యార్థి దశ నుండి మొక్కలు నాటడం అలవర్చుకోవాలని ఆర్వీఎం బ్లడ్ స్వచ్ఛంద సేవా వ్యవస్థాపకుడు కన్నా పేర్కొన్నారు. బుధవారం కన్నా పుట్టినరోజు సందర్భంగా వారి పాప పారుల్ మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు. సెయింట్ మేరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తన కుమార్తె మొక్కలపై తనకు ఉన్న ప్రేమను వ్యక్తపరుస్తూ రామవరంలోని గవర్నమెంట్ హై స్కూల్ లో పండ్ల మొక్కలను నాటడం జరుగిందన్నారు. మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో హరిత దీక్ష తీసుకోవడం జరిగిందని నేటితో 50 మొక్కలు నాటడం జరిగినదన్నారు. తనకి మొక్కలపై ఉన్న ఆసక్తిని గమనించి తన వంతు తొడ్పాటు ను తన కుమార్తెకు అందించడం జరిగింతుందాన్నారు. విద్యార్థి పారుల్ మాట్లాడుతు తాను రెండువేల మొక్కల నాటడం లక్ష్యంగా పెట్టుకున్నానని బావి తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించడం తన లక్ష్యమని తెలిపింది.



# పాల్వంచలో ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేయండి



## –డిఎస్‌పి కి వినతిపత్రం అందజేసిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో పోలీస్ శాఖా విధిస్తున్న ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేయాలని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పాల్వంచ పోలీస్ డిఎస్‌పి ఆర్ సతీష్ కుమార్ కు కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచలో మార్కెట్ ఏరియా వ్యాపార సముదాయాలుండే ప్రాంతమనే, నిత్యం రద్దీగా ఉంటుందని, వాహనాలు నిలపడానికి కూడా స్థలం దొరకదని, వాహనాలు నిలిపితే పోలీస్ వారు వెంటనే ఫోటోలు తీసి, ఫైన్ వేస్తున్నారన్నారు. పాల్వంచలో హైవేలో కూడా అకారణంగా ఫోటోలు తీసి, ఫైన్ లు వేస్తున్నారన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలను సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల పోలీస్ శాఖని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్‌డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, పాబోలు నాగేశ్వరరావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఎస్ కే చాంద్ పాషా, ఒలపల్లి రాంబాబు, పైడిపల్లి మహేష్, పిలకా రమేష్, ఉండేటి శాంతివర్ధన్, వజ్జల రాము, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, పాల్గొన్నారు.

# పోలీస్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ.





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాల్వంచ ఎక్సైజ్ శాఖా, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకై, ర్యాలీ అవగాహనా సదస్సు ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్, సిఐ వినయ్ కుమార్, ఎస్సై రాము, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం పై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి

## –సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండే విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని ఇల్లెందు మండల న్యాయ సేవా అధికార సమితి చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు ఎస్టీ గిరిజనుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఇల్లందు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ కీర్తిచంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి, అక్రమ రవాణాను అరికట్టడంపై విద్యార్థినులకు జడ్జి కీర్తిక చంద్రిక రెడ్డి అవగాహన కల్పించారు. తెలిసిన వ్యక్తుల ద్వారా గాని తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉంది అని తెలిపినారు. విద్యార్థినులు యైన మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని అందులో ఏమి వస్తువులు ఉన్నాయో తెలుసుకొని వ్యవహరించాలని వారి బారిన పడి మోసపోవద్దని ఆ బాధ్యత మీదే అని ఈ సందర్భంగా ఆమె తెలియజేసారు. యుక్త వయసులో ఉన్న మీరు ప్రలోభాలకు మోసాలకు గురి కాకుండా తెలివితో వ్యవహరించాలని అప్పుడే మనకు మంచి భవిష్యత్తు లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి కె. ఉమా మహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ఇల్లందు ఎస్.ఐ సందీప్ కుమార్, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం పద్మ, బోధన, బోధనేతర , కోర్టు,పోలీసు సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయివేట్ పాఠశాలల్లో జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ

## – టీజె ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

## –జీవో జారీ చేసిన విద్యాశాఖ అధికారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ (అక్రిడేటెడ్ ) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 % ఫీజు రాయితీ కల్పించాలని టియూడబ్ల్యు జె (టీజె ఎఫ్)జిల్లా అధ్యక్షులు కళ్ళోజి శ్రీనివాస్ కోరారు. బుధవారం టీజె ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. దింతో స్పందించిన విద్యాశాఖ అధికారి ఇందుకు సంభందించి ప్రత్యేకంగా జిఓను జారీ చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా పని చేస్తూ ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడేటెడ్ జర్నలిస్ట్ లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని టీజె ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్,ఎండీ షఫీ కోరారు. ప్రతామిక విద్య చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశం జరుగుతుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చంద్ర నరసింహారావు, సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, సీమకుర్తి రామకృష్ణ, కే.వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, రాజ్ కుమార్ తాంద్ర, నరేష్, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతల గర్భిణీ స్త్రీల వివరాలు నమోదు చేయాలి

## –అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పడమటి నర్సాపురం రైతు వేదికలో కొమ్ముగూడెం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్ల కు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ స్సమావేశంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలు,గర్భిణీల వివరాలను ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయాలని సూచించారు. గర్భిణీ,బాలింతల ఆధార్, మొబైల్ నెంబర్లను అనుసంధానం చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చూడాలన్నారు. గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేసే విధంగా చూడాలని, సమావేశంలో అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం సెక్టార్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# నూతన చట్టాలపై అవగాహనా సదస్సు






కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కోర్టుల భవన సముదాయంలో జూలై 1 నుండి అమలు కానున్న క్రిమినల్ మేజర్ చట్టాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు అవగాహన కలిగించారు. కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత , భారతీయ సురక్ష సంహిత, భారతీయ సాక్ష అధినీయం 2023 లపై పాత చట్టాలలో కొత్త చట్టాలలోనున్న తేడాలను సెక్షన్ల వారీగా న్యాయవాదులకు విశదీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు అవగాహన సదస్సు ఎ%శీ%తగానో ఉపయోగపడుతుందని ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజులలో అనేకం నిర్వహిస్తామని బార్ అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. ఈ సదస్సుకు పాండురంగ విట్టల్ వందన సమర్పణ చేశారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో చెరవాణిలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –నేడు మణుగూరులో జరగనున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రావులమ్మ దశదినకర్మలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు హాజరు కాలేకపోతున్నానని శాసనసభ్యులు పాయంతో చేరవాణిలో మాట్లాడారు.ఢిల్లీలో పార్టీ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని రద్దుచేసామని ఆయన అన్నారు. కావున నియోజకవర్గంలో ప్రజలు ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు గమనించగలరని క్యాంపు కార్యాలయం నుండి తెలియజేశారు.

## చింతా స్వరాజ్యరావు భౌతికాయానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)మండల సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చింత స్వరాజ్య రావు అనారోగ్యంతొ బుధవారం తుది శ్వాస విడిచారు. స్వరాజ్యరావు మరణించారన్నా సమాచారం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి స్వరాజరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయిల కృష్ణయ్య, యల్లంకి చిన్న నాగేశ్వరావు, ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, కోట కుమార్ బాబు, గోలి సిల్వరాజు,మంద సురేష్, పోతురాజు నరసింహారావు, నార పోగు నరసింహారావు, మందా దేవేందర్, మంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకి రూ15600లు వేతనం ఇవ్వాలి

### –ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకి రూ 15600లు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య పేర్కొన్నారు. బుధవారం కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ జీవో 60ప్రకారం కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ కట్టవగా కార్మికులకి రూ 13600 లు ఇవ్వాల్సి ఉన్నదన్నారు. కానీ అధికారులు చేసిన చిన్న తప్పు లెక్కల ప్రకారం కార్మికులకు జీతం తగ్గించడం జరిగిందని, ఆర్.సి.ఎన్.ఓ 65 బిఎంఈ 2022 1982న సర్కులర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ సర్కులర్ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల పని చేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు జీతం రూ 1293 లు కార్మికుల చేతికి రావాల్సి ఉన్నదన్నారు. కానీ కాంట్రాక్టర్లు పీఎఫ్ కాంట్రాక్టర్ సైడ్ పీప్ మొత్తం 25% కలిపి రూ 3025 లు కార్మిక వేతనాల్లో జమ చేయాల్సి ఉంటుందని, డీఎంఈ సర్కులర్ ప్రకారం రూ 1293 లు కార్మికుల అకౌంట్లో రావాల్సి ఉండగా ఆ మేరకు వేతనాలు వారి చేతికి అందటం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు జీవోను సరిచేసి కార్మికులకు రావలసిన వేతనాన్ని తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ కార్యదర్శి గెద్దాడి నగేష్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖయుమ్ ఫయుం, శివారెడ్డి, మనోజ్, నాగేశ్వర్, సీతారాం, ప్రవీణ్, వంశీ, రాము, పవన్, వీరమ్మ, వరలక్ష్మి, సుగుణ, దయానంద్, పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

### – యర్రగాని కృష్ణయ్య

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం మరియు తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ లో జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మారి ఆరు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారితే తమ బ్రతుకులు మారతాయని ఎంతో ఆశించిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. గతంలో చేసిన పోరాటాల ఫలితంగా యాజమాన్యంతో కుదిరిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను కూడా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నిరాశతో, ఆవేదనతో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు కే నరసింహ, వినోద, ఆర్ పద్మ, విజయలక్ష్మి, లక్ష్మి ,శ్రీను, శాంత ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షుడిగా మాలోత్ గాంధీ

లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్) – బీజేపీ మండల నూతన అధ్యక్షుడిగా మాలోత్ గాంధీ నియమితులయ్యారు. బుధవారం పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాలోత్ గాంధీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సమన్వయంతో పని చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేపడతామన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలో అభ్యర్థులను బరిలో దించుతామని పార్టీ వార్డు స్థాయి నుంచి బలోపితం చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన పో నీశెట్టి వెంకటేశ్వర్లు. నోముల రమేష్, గొడుగు శ్రీధర్ యాదవ్, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం



**–జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)– మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగ బుధవారం ధన్వంతరి ఫార్మాసూటికల్ కళాశాల, సుజాతనగర్ లో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. యువతకు దుఃఖం కలిగిన సందర్భములలో మత్తు పదార్థాలకు అలవాటు పడి దానిని వ్యసనంగ మార్చుకుంటున్నారని అన్నారు. బంధాలు లేకపోవడం కూడా డ్రగ్స్ అలవాటుకు కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ముఖ్యంగ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలని అన్నారు. కళాశాలలో మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల పై జరిగే అనర్థాలపై కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటులకు లోను కాకుండా ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి అన్నారు. కార్యక్రమం అనంతరం మత్తుపదార్థములకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.భాస్కర్, వైస్ చైర్మన్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి, సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం,ప్రిన్సిపల్స్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ జి. నాగరాజు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, పార లీగల్ వాలంటీర్ బి. రాజమణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలి

**–సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు**

**–కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావుల వేలంకు నిరసనగా సిపిఎం ఆందోళన**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి బొగ్గు బావుల వేలంను నిలిపివేయాలని సింగరేణికే నేరుగా బొగ్గు బావులను కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద అమరవీరుల స్తూపం దగ్గర నిరసన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలోనే కేంద్ర ప్రభుత్వం నాలుగు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు అప్పగించిందని, మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమని ఆయన అన్నారు. ఓ వైపున సింగరేణి ప్రైవేటుపరం చేయబోమని ప్రగల్భాలు పలుకుతూనే ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు సింగరేణి బొగ్గు బ్లాకులను అప్పగించే కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి బ్లాకులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముందని ఆయన ప్రశ్నించారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీనపడి మూతపడే పరిస్థితి ఏర్పడిందని దీనికి మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన విమర్శించారు. ఒకవైపు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మరోవైపు ప్రభుత్వాలకు ఆదాయం వనరుగా ఉన్న సింగరేణి ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం అంటే భవిష్యత్తు నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా ప్రభుత్వ రంగ ఖజానాను కొల్లగొట్టి ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం కోల్ మైన్స్ చట్టాన్ని మినరల్స్ అండ్ మైనింగ్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ చట్టాలకు సవరణలు చేసిందనీ, ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా ఉండడం కోసమే ప్రభుత్వం ఈ మార్పును చేసింది.వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు సింగరేణి కట్టబెట్టలని ప్రయత్నిస్తున్నది దీని వలన తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుంది. అలాగే నేరుగా సింగరేణి సంస్థ కూడా వేలం పాటలో పాల్గొనాలని సలహాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరించే విధానాలను వెనుక్కు తీసుకోవాలని నేరుగా బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, నాయకులు ఎన్ఎస్ రాజు, ప్రశాంత్, సతీష్, సలీం, బాలకృష్ణ, రుహీన, చంటి, తదితరులు పాల్గొన్నారు.



## క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్ లలో ఐఎన్టి యుసి ప్యానల్ ఆరు స్థానాల గెలుపు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో బుధవారం జరిగిన క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్ లలో ఐఎన్టి యుసి ప్యానల్ ద్వారా క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ లుగా పోటీ చేసిన ఏడు స్థానాలకు అందులో భాగంగా మహిళ రిజర్వేషన్ ఒకటి ఐఎన్టియుసి అభ్యర్థి జి పద్మావతి, యునానిమస్ అవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీ 1, జనరల్ క్యాటగిరి 5 స్థానాలకు ఐదు మహిళా డైరెక్టర్ తో కలిపి ఆరు స్థానాలకు ఐఎన్టియుసి ప్యానెల్ డైరెక్టర్స్ అభ్యర్థులు గెలవడం జరిగింది. గెలిచిన అభ్యర్థులు సంఘవిరా ఐమంత్స్ 41 ఓట్లతో మొదటి స్థానం, మెంగాని అశోక్ 38 ఓట్లతో రెండవ స్థానం, శ్రీకాంత్ శర్మ 35 ఓట్లతో మూడో స్థానం, బాబుదిన్ 29 ఓట్లతో నాలుగో స్థానం, ఎస్. రామచంద్రరావు 28 ఓట్లతో ఐదవ స్థానం లో మొత్తం ఆరు గురు డైరెక్టర్లు, ఐఎన్టియుసి ప్యానెల్ ద్వార గెలవడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ ప్యానెల్ లో క్రెడిట్ సొసైటీ డైరెక్టర్గా పోటీ చేసిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గెలుపులో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డా: సంజీవరెడ్డి,సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ముందు ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలన్నారు. గెలిచిన అభ్యర్థులు రజాక్ కు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా గెలిచిన అభ్యర్థులు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీనియర్ నాయకులు ఆల్బర్ట్, రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, సూపర్వైజర్లు, వై రవి, నాగ మోహన్, రమేష్ బాబు, భానుచందర్, యాకుబుద్దీన్, బిఎంఎస్ నాయకులు టీఎస్ పవన్ కుమార్,కాసర్ల మోహన్, లిక్కి చంద్రశేఖర్, ఐఎన్టియూసి నాయకులు జి దుర్గాప్రసాద్. జీవెల్ శ్రీనివాస్, కే సమ్మయ్య, కలవల శ్రీనివాస్, కిరణ్ కుమార్,సుందర్ రాజ్, దేవేందర్, ఖజా పాషా, పి ఆర్ సి రెడ్డి, టిఆర్ఎస్ రాజు, రాజయ్య, సత్యనారాయణ, నరసింహారావు, రమేష్, మహేష్, గుగ్గిల శ్రీనివాస్, కొప్పుల కుమార్, పరశురాం, కొప్పుల కుమార్ ప్రకాష్,జడల చంద్రశేఖర్, నరేష్, ప్రవీణ్ కుమార్, రాంధాని,



## మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలి

**– షీ టీంఎస్ఐ రమాదేవి**





చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని ఆనందఖని జెడ్పిహెచ్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు, ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీం ఎస్ఐ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. యువత, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని.. గుట్కాలు, మత్తుపదార్థాలు విక్రయించే, చలామణి అయ్యే ప్రాంతాల సమాచారం తెలిసినప్పుడు పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశాలలు,పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి, గుట్కాలు విక్రయించిన, వినియోగించిన నేరమేనని తెలిపారు. గంజాయి నిర్మూలించాలని ఓల్డ్ కొత్తగూడెం ఏరియా లో ఫ్లెక్సీలను ప్రదర్శించి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ లక్ష్మి, షీ టీం సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామ సమీపంలో వ్యవసాయ కూలీల ఆటో బోల్తాపడిన ఘటనలో గాయలపాలైన కూలీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాటి బాలకృష్ణ, చింతా సుజాత లను పరామర్చించి వారికి అందుతున్న వైద్యచికిత్స గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమని బాధితులకు పరిహారం అందించేందుకు మంత్రులతో మాట్లాడతానన్నారు. ఆయనతో పాటుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబిసి అధ్యక్షులు అల్లడి నరసింహారావు, కొత్తగూడెం ఒబిసి టౌన్ ప్రెసిడెంట్ కవడగాని జయప్రకాష్, పాల్వంచ పట్టణ మైనారిటీ అధ్యక్షులు సత్తార్, బొల్లం ఉదయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బొబ్బల వెంకట్, నరేష్, సుధాకర్, బొబ్బల గణేష్, జుత్తు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ప్రజల దాహార్తి తీర్చేందుకు అమృత్ 2.0 పథకం



**– సుమారు రూ 74.68 కోట్లు మంజూరు"**

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –కొత్తగూడెం ప్రజల దాహార్తి తీర్చేందుకు అమృత్ 2.0 పథకాన్ని సుమారు 74.68 కోట్ల తో ప్రారంభించనున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని ఉద్దేశంతోటి గతంలోనే అమృత్ 2.0 పథకం క్రింద ఐదు సంవత్సరాల కాలానికి 2021–22 ఆర్థిక సంవత్సరం నుండి 2025–26 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. అమృత్ 2.0 పథకం కోసం సుమారు రూ 2,99,వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం అంచనా వ్యయం వేసిందని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద అన్ని రాష్ట్రాల్లో కలిపి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ 66,750 వేల కోట్లు మంజూరు చేసిందని, ఈ ప్రాజెక్టు నిర్వహణ కార్యాలయాల ఖర్చు నిమిత్తం దాదాపు రూ 269 కోట్లు కూడా మంజూరు చేసిందని అన్నారు. ఈ అమృత్ 2.0 పథకం కింద కొత్తగూడానికి కూడా మంచినీటి అవసరాల కోసం సుమారు రూ 74. 68 కోట్ల ను మంజూరు చేసినందుకు మొదటగా ఈ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రాలలో బిజెపి అధికారం ఉన్నా లేకున్నా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి కూడా అవసరమైన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని మంచినీటి సమస్య శాశ్వతంగా తీరబోతుంది అంటే దానికి కారణం కేంద్ర ప్రభుత్వ నిధులే అని అన్నారు. కొత్తగూడెం పట్టణం పాల్వంచ పట్టణం అభివృద్ధితో పాటు ఈ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధిలో 60 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పినపాక బీజేపీ కాంటెస్టెడ్ అభ్యర్థి పోడియం బాలరాజు,జిల్లా కార్యదర్శి నోముల రమేష్,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ,అశ్వాపురం మండల అధ్యక్షులు కల్లూరి రామారావు,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి శ్రీ రాం సాయి కిరణ్,ములకలపల్లి మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్,బియ్యని విజయ్,మిర్యాల రాధాకృష్ణ,బాడిశ శివాజీ,ధనలక్ష్మి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ పథకాల చేర్పింపులో ఎల్లారావు కు ప్రథమ బహుమతి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన వివిధ పథకాలలో 2023 – 2024 ఆర్థిక సంవత్సరములో ప్రతిభ కనపరిచిన బ్రాంచి పోస్టుమాస్టర్లు మరియు అసిస్టెంట్ పోస్టుమాస్టర్లకు పాల్వంచ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ అవార్డులు ప్రధానం చేసారు. సబ్ డివిజన్ పరిధిలోని పాల్వంచ మొలకలపల్లి దమ్మపేట అశ్వరావుపేట మండలాలలోని బ్రాంచి పోస్టుమాస్టర్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన పాల్వంచ మండలం పాండురంగాపురం బ్రాంచి పోస్ట్ మాస్టర్ బండి ఎల్లారావు ప్రథమ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని బ్రాంచి పోస్టుమాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచి పోస్టుమాస్టర్లు, ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్, ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్, మేనేజర్ జగదీష్, పోస్టుమాస్టర్ ఉపేందర్, మెయిల్ ఓవర్సీస్ శేషు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పిఎఫ్ పాస్ బుక్ వివరాలను కార్మికులకు అందజేయాలి

–ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో పీఎఫ్ కమిషనర్ కి వినతిపత్రం అందజేత

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం రీజియన్ స్థాయి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల 2021 నుండి 2024 మార్చి 31 వరకు మూడు సంవత్సరాల పిఎఫ్ పాస్ బుక్ వివరాలు అందజేయాలని బుధవారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడెం సీఎం పిఎఫ్ కార్యాలయంలో పిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం కనకమ్మ గారికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి ఎం పి ఎఫ్ బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి) వార్షిక జమ వివరాల తో కూడిన పాస్ బుక్ లు అందజేయలేదని వెంటనే అందచేయాలన్నారు. సింగరేణి పర్మినెంట్ కార్మికులతో పాటు వర్కర్లకు కూడా ఆన్లైన్ అందుబాటులో ఉంచాలని కోరారు, చనిపోయిన లేదా అనారోగ్య కారణాలతో ఇతర కారణాలతో పని మానివేసిన కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ రిటర్న్ (వాపస్) వెంటనే ఇవ్వాలని, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, సిల్ట్, నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు ఇతరులకు కూడా సీఎం పిఎఫ్ స్కీం అమలు చేయాలన్నారు. పెన్షన్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల శివ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

**– రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**

**– ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు**

**– కలెక్టరేట్ ముందు ఐఎఫ్టియు ధర్నా**






కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్టియు ఆద్వర్యంలో డిమాండ్ చేశారు. బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, గౌని నాగేశ్వరావులు పాల్గొని మాట్లాడారు. బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రాగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తామని బరితెగించి ప్రకటించడాన్ని కార్మిక వర్గం ప్రతికటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం27,000గా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి గ్రామపంచాయతీ, మున్సిపల్, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్, ఆశ, అంగన్వాడి, మిడ్ డే మీల్స్, యూనివర్సిటీ, డిగ్రీ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం27వేల రూపాయలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 6 నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. హమాలి, ఆటో, మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే 20లక్షలు, సహజ మరణానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు మెమోరండం సమర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్, కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు నాయకులు యాసారపు వెంకన్న, డి.మోహన్రావు, బి.వెంకటమ్మ, తొగర సామెల్, పందిర్లపల్లి వీరన్న, గడ్డం నాగేష్, రామిశెట్టి నరసింహారావు, ఆదెర్ల అంజయ్య, ఆర్.మోహన్రావు, కొండ్రు శైలజ, యర్నం శ్రీను, మంకెన వెంకటేశ్వర్లు, సోమ వినోద, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పించన్లు వెంటనే లబ్ధిదారుల ఎకౌంట్లో వేయాలి

**–సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్..**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పించన్లు లబ్ధిదారులకు వెంటనే వారి వారి ఎకౌంటు లో వేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎనిమిదవ వార్డు మనుభూతుల చెరువు కాలనీలో రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా వృద్ధాప్య వితంతు వికలాంగులు మరియు ఒంటరి మహిళ పించన్లు లబ్ధిదారులకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఏప్రిల్, మే రెండు నెలల పించన్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తక్షణమే ఆసరా పించన్లు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల లో భాగంగా ఆసరా పించన్లను రూ 4000లకు పెంచి అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు జీ .లక్ష్మణ్, పార్టీ సభ్యులు చిట్టెమ్మ ,సక్కుబాయి, బాయమ్మ, సీనమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆగని భూ దందా, మారని అధికారుల వైఖరి

**-నాగమణి ఇందిరమ్మ ఇల్లు పై అధికారుల నిర్లక్ష్యం**
**-ఉన్నతాధికారులందరికి ఫిర్యాదు, -లభించని పరిష్కారం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
గత ప్రభుత్వ హాయంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో జరిగిన భూ దందా, ఈ విషయంలో జరిగిన అరెస్టులు , పడ్డ శిక్షలు ఎలాంటి ప్రభావం చూపటం లేదని అధికారుల మారని వైఖరి స్పష్టం చేస్తోంది దని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే వి కృష్ణా రావు ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక , హీరో నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో బాధితురాలు నాగమణి రఘునాథ పాలెం తహసీల్దార్ విల్సన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హాయంలో బాధితురాలు నాగమణి కి ఇందిరమ్మ గృహం మంజూరు అయ్యిందని,ఆర్థిక కారణాల దృష్ట్యా తనకు వచ్చిన స్థలంలో బేస్మెంట్ స్థాయి లో నిర్మాణం పూర్తి చేసుకోగా ఆ స్థలంలోనే ఆ బేస్మెంట్ల మీదనే మరొకరు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు . పువ్వాడ ఉదయ నగర్ పంచాయతీలో ఈ సంఘటన జరిగిందని పేర్కొన్నారు. అక్కడి సర్పంచ్ స్వయాన అన్న తన కూతురి కీ నాగమణికి వచ్చిన ఇందిరమ్మ ఇంటి స్థలంలోనే ఇల్లు కట్టడం దారుణం అని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో సహా ఉన్నతాధికారులు అందరికీ ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ విషయంపై రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్ అలాంటి విచారం చేపట్టకుండా , బాధితురాలికి న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పువ్వాడ ఉదయ్ నగర్ పంచాయతీలో జరిగిన భూ దందా గురించి అనేక పత్రికలలో విస్తృతంగా కథనాలు వచ్చినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా బాధితురాలు నాగమణికి న్యాయం చేయాలని లేనిపక్షంలో తాము ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య భూక్య ఉపేంద్రబాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల రూప్సీ , కార్యదర్శి జయ , ఉపాధ్యక్షురాలు స్పందన , నాయకులు జ్యోతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు రవీందర్ నాయక్, పెళ్లూరి విజయ్ కుమార్ ఉన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో ఈనెల 28న మెగా జాబ్ మేళా

**- 60 కంపెనీల తరఫున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు**
**- 5,000మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్పీఈపీ చైర్మన్ కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా.. స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది.

**జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో..**
ఈ నెల 28వ తేదీన కూసుమంచిలోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఇందుకోసం 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై.. 5,000మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు. 7వ తరగతి నుంచి మొదలు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీ టెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది.

**విభిన్న రంగాల్లో... అనేక అవకాశాలు**
రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో డ్రైవర్ మొదలు.. ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు, ఐటీ విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నారు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నీట్ పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలి

**-సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**
**-విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ఎన్.టి. ఏ ను రద్దు చేయాలి**
**-ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం,అడ్డుకున్న పోలీసులు**
**-విద్యార్థి యువజన సంఘాల నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట**
**- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**





**ఖమ్మం,(సూర్య బ్యూరో ):**
దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన,నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్పి.డి.ఎస్.యుజిల్లా కార్యదర్శి మస్తాన్ డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్. ఏ ఐ.వై.ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్,పి.వై.ఎల్రాష్ట్ర కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ. కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం బుధవారం కొత్త బస్టాండ్ ఎదురుగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు.విద్యార్థి యువజన నాయకులకు పోలీసులు మధ్య తోపులాట జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందన్నారు . కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి,కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని వారు విమర్శించారు . ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని వారు అన్నారు.లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు పవన్, మనోజ్,అయ్యప్ప, నరేష్,గోపి ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, రాజు,మనోజ్,వినోద్ రావు పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు క్రాంతి, మణికంఠ, గోపి, రామకృష్ణ. ఏ . ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు డి.వై.ఎఫ్. ఐ నాగరాజు కూరపాటి శ్రీను. పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి రమేష్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోల్లం సాయికి మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



**వైరా సూర్యరూరల్ న్యూస్**
వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన రక్త దాత బోల్లం సాయికి మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చిన్న ఉద్యోగం చేస్తున్న సాయి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వెన్నుపూసకు పెద్ద గాయం కావడంతోపాటు ఎడమ కాలు విరిగింది. వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. సహాయం కోసం మార్పు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా బుధవారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత హైదరాబాదులోని హాస్పిటల్ కు వెళ్లి సాయి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 5000/– ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రక్తదానం శిబిరాల్లో బోల్లం సాయి సామాజిక బాధ్యతతో రక్తదానం చేయడంతోపాటు తన స్నేహితుల ద్వారా కూడా రక్తదానం చేయించేవాడని తెలిపారు. సాయి తల్లి సుజాత చనిపోయిందని, తండ్రి బోల్లం రామకృష్ణ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వైద్యానికి 5 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెబుతున్నారని, ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న సాయికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబోలు సునీత, నల్లబోలు సాయి, నేరేళ్ళ రాకేష్, బోల్లం ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయ్య మృతికి నామ సంతాపం - నివాళి

## -ఫోన్‌లో ఏదునూరి కుటుంబ సభ్యులకు నామ పరామర్శ



వైరా.సూర్యమేజర్ న్యూస్:- బీఆర్ఎస్ పార్టీ వైరా మండల నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు తండ్రి ఏదునూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందగా, బుధవారం వైరాలో దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఏదునూరి శ్రీనివాసరావు కు ఫోన్ చేసి, పరామర్శించి, వారి తండ్రి మృతికి సంతాపం తెలిపి, నివాలర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని కోరుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మానసిక భరోసా కల్పించారు.

**కనకమేడల సంతాపం**

కాగా నామ నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మంలోని నామ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో కూడా పార్టీ నాయకులు వైరా వెళ్లి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, చంద్రయ్య చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, షేక్ సైదా, వీసం శ్రీనివాసరావు, గుగ్గిళ్ల రాధాకృష్ణ, వాకదాని కోటేశ్వరరావు, శింగారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య...

## -ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు.....,



చింతకాని సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం దుస్తులు నోటుబుక్స్ వంటివి కూడా అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిక్షం, గీత, శ్రీదేవి, వరలక్ష్మి, కిషోర్ కుమార్, నయీం పాషా, సుగుణ శిరోమణి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏదునూరి చంద్రయ్య "దశ దిన "ఖర్మ కు హాజరైన -ఎమ్మెల్యే మాళోత్ రాందాస్



సూర్య మేజర్ న్యూస్:- వైరా నియోజకవర్గం వైరా మండలం కేంద్రాలో రిటైర్డ్ యస్. యస్. పి. ఉద్యోగి ఏదునూరి చంద్రయ్య దశ దిన ఖర్మ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుమారులైన ఏదునూరి సీతారాములు,ఏదునూరి వెంకటేశ్వర్లు,ఏదునూరి శ్రీను , మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైరా సహకార సంఘ అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి,కట్ల రంగారావు,రాంపూడి రోషయ్య, దాసరి దానియేలు, మట్టూరి కృష్ణారావు,బొళ్ళ గంగారావు,ఆది ఆనందరావు, మల్లు రామకృష్ణ,తేళ్ళూరి వీరయ్య, తొటకూర వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వందనం లిఫ్టు పేజ్ టు ద్వారా చిన్న గోపతి,అమ్మపాలెం భూములకు నీరు అందించాలి... బొంతు రాంబాబు

## -ప్రజా ఉద్యమాల కోసం పనిచేయండి...భూక్య.వీరభద్రం...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)... వర్షాధారంతో పండించే పంటలు దిగుబడి రాక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వందనం కోదుమూరు లిఫ్ట్2వ పేస్ ద్వారా చిన్నగోపతి అమ్మపాలెం గ్రామాలకు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు. రాంబాబు, భూక్య.వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. చిన్నగోపతి గ్రామంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ మండలస్థాయి శిక్షణా తరగతులు బుధవారం ముగిసాయి.ఈ కార్యక్రమానికి హాజరైన బొంతు,భూక్య మాట్లాడుతూ... ఆర్థిక అంశాలు,పార్టీ బలోపేతానికి కృషి తదితర అంశాలపై వారువివరించారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనుకూలంగా ఉండాలి తప్ప పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండకూడదని ప్రభుత్వాలను ఎన్నుకున్నది ప్రజలు కావున ప్రభుత్వాలు ప్రజల కోసమే ప్రజల అనుగుణంగా వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం కేంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ లను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం కోసం వేలం వెయ్యాలని చూస్తుందని ఇది మంచి పద్ధతి కాదని దీన్ని వెంటనే ఉపసంహరించుకుని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని లేని పక్షంలో మా కోపానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దేశంలో రోజు రోజు నిరుద్యోగుల సమస్యలు పెరిగిపోతు%శీ%దని కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మారిన వాతావరణ పరిస్థితుల వల్ల పంటలపై వైరస్ సోకి తీవ్ర ప్రభావం చూపుతోందని ,వ్యవసాయ ఉత్పత్తులు దిగుబడి తగ్గి పెట్టుబడి రాక రైతులు ఆత్మ హత్య చేసుకుంటున్నారన్నారు.వర్షాధారపై ఆధారపడి సాగుచేస్తున్న చిన్నగోపతి,అమ్మపాలెం రైతులు అతి వృష్టి, అనావృష్టి ప్రభావంతో నష్టపోతున్నారని అందుబాటులోవున్న వందనం లిఫ్ట్ 2వ పేజ్ ద్వారా తక్షణమే నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.పార్టీ నిర్మాణం,అభివృద్ధి తదితర అంశంపై సభ్యులకు వివరించి పార్టీ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాల కోసం పని చేయాలనే అన్నారు. ఈ క్లాసులకు పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల కుటుంబరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మెరుగు సత్యనారాయణ,మండల సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య,మోత్కూరు వెంకటేశ్వరావు,బోయినపల్లి శ్రీనివాసరావు,దారగాని.రాములు,లింగాల చినదానయ్య బుర్రి గోపయ్య, రూబెన్,రమణ, సరోజిని, కుమారి ,బందారు వీరభద్రం చింతపల్లి ప్రసాదు, బుర్రి.కొండయ్య,అన్నారపు వెంకటేశ్వర్లు, అఫ్జల్ సాంబయ్య మోహన్ రావు చింత నిప్పు చలపతిరావుతదితరులు పాల్గొన్నారు.

# యువతపై మారకద్రవ్యాల పంజా.....




చింతకాని సూర్య మేజర్ న్యూస్:- యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని యువతపై మాదకద్రవ్యాల ప్రభావం అధికమవుతుందని దానిని అరికట్టాలని చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని చింతకానిలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని ఎస్సై నాగుల మీరా జెండా ఊపి ప్రారంభించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు. యువత మొత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనములో పయనిస్తుందని అర్థం అలాంటిచోట సామాజిక మానసిక శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని అందుకే దేశ భవిష్యత్తును కుంగదీసే మారక ద్రవ్యాలను అక్కడ బందీగా అరికట్టాలని డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధి అని.. అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. దేశీయంగా ప్రభుత్వాలు మధ్యాన్ని ఆదాయ మార్గంగా చూస్తుండడంతో దాని వినియోగానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని మద్యానికి బానిస ఎంతోమంది తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని మద్యం డ్రగ్స్ మత్తు లో తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని 26% ప్రజలు మత్తు పదార్థాలు లేని తమ ధైర్యం దినచర్యలు చేయలేకపోతున్నారని పరిశ్రమలో వెల్లడైందని అన్నారు ముఖ్యంగా గంజాయిలో ఉండే టెట్రా హైడ్రో కెనా బినాయిడ్ (టిహెచ్ సి) అనే రసాయనం వ్యక్తులను దానికి బానిసలుగా మారుస్తుందని అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి శ్రద్ధ ఏకాగ్రత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందని తద్వారా యువకుల్లో చురుకుదనం సల్లగిల్లుతుందని కనుక గంజాయి భారీ నుండి కాపాడుకోవాలని యువతకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో రామయ్య, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యూనియన్ రాష్ట్ర నాయకులు

## -గంగుల భాగ్యావతిని పరామర్శిస్తున్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 26 : పట్టణానికి చెందిన కోఆపరేటివ్ బ్యాంక్ డీటెయిల్స్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కనకం జనార్దన్ రావు బుధవారం గంగుల పుల్లయ్య గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంగుల పుల్లయ్య చిత్రపటానికి వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఓం ప్రకాష్, డిసిసిబి కల్లూరు బ్రాంచ్ మేనేజర్ నాగల రాణి, అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, రిటైర్డ్ మేనేజర్ ఊటుకూరు నరసింహారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుట్ట రిజిస్ట్రేషన్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- రిజిస్ట్రేషన్‌కు సహకరించిన అధికారులు సస్పెండ్ చేయాలి**

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రబాబు**

వైరా.సూర్యరూరల్ న్యూస్‌బీ-



వైరా మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డులో ఉన్న 98 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ గుట్టాను గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు కాపాడాలని మరోసారి ప్రభుత్వ భూములను జోలికి పోకుండా ఉండేవిధంగా జిల్లా కలెక్టర్ కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్ర బాబు అన్నారు. బుధవారం యర్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ గుట్ట పక్కన ఉన్న ఇంటి స్థలం 275.5 గజాలు ఉంటే దానిని 709.5 గజాలు ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారు అధికారులకు అక్కడ భూమి ఉందా లేదా ఆ భూమి ఎవరిది అనేది తెలియదా? ప్రభుత్వం భూమి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ప్రభుత్వ భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతికి తెరలేపి అక్రమ సంపాదన కోసం వైరా నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ గుట్ట 403 గజాలు రిజిస్ట్రేషన్ చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు. అన్ని తెలిసే గుట్టను రిజిస్ట్రేషన్ చేశారు అని ఆయన అన్నారు. గుట్ట రిజిస్ట్రేషన్ లో కిలకంగా వ్యవహరించిన అప్పటి మున్సిపల్ అధికారులు, అప్పటి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని వారిపై కేసు నమోదు చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశించి గుట్ట రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికే గుట్ట రిజిస్ట్రేషన్ లో లక్షలాది రూపాయలు చేతులు మారాయిని ఆరోపణలు గుప్పుమంటున్నాయని డబ్బులు కోసం ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులే అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేస్తారా, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఆక్రమణ జరిగిందని ఆ భూములను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బయటికి తీస్తుందని ఆయన గుర్తు చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ గుట్ట రిజిస్ట్రేషన్ రద్దుచేసి రిజిస్ట్రేషన్ కారకులు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యర్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యమల గోపాలరావు,మిట్టపల్లి రఘవ రావు,గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ని 63 మంది పేద విద్యార్థులకు బుధవారం సుదర్శన్ ఫౌండేషన్ అధినేత, పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి చేతుల మీదగా నోట్ బుక్స్,పెన్సిల్,పెన్ని లను పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్ని, పెన్సిల్స్ అందించటం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా భావంతో ఇటువంటి కార్యక్రమాలతో పేద విద్యార్థులకు చేయూత నివ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప, వాలంటీర్లు లక్ష్మి, రాజేశ్వరి,సంఘ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలలో చతికల పడ్డ బిజెపి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు- పొన్నం వెంకటేశ్వరరావు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ చతికల పడిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు రెండో రోజు బుధవారం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొన్నం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు బలపడుతున్నాయని అన్నారు. అధికార పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలతో పరిష్కార మార్గం చూపుతామన్నారు. ప్రస్తుత మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నాయకులను కార్యకర్తలను సిద్ధపరిచేందుకు ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ అనుసరించే రాజకీయ విధానాలను కార్యకర్తలకు వివరించడమే శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశమని అన్నారు. తొలుత మతం మతోన్మాదం అనే అంశంపై ప్రముఖ విద్యావేత్త బోడభట్ల రవీందర్ క్లాసును బోధిస్తూ మత విశ్వాసాలకు సిపిఎం వ్యతిరేకం కాదని అది వ్యక్తిగత విషయమని ప్రతి ఒక్కరి మతస్తుల విశ్వాసాలను పార్టీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని అన్నారు. విద్యార్థుల మనసులను మలినం చేసేలా మత భావాలను ప్రేరేపించే విధంగా పాఠంశాలను ప్రచురిస్తున్నారని అన్నారు. గాంధీని చంపిన గాడ్సే చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియకుండా బిజెపి మతోన్మాదులు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. నిర్మాణం కర్తవ్యాలు అనే అంశాన్ని మండల కార్యదర్శి దివ్వల వీరయ్య బోధిస్తూ కార్యకర్తలు పార్టీ నిర్మాణాన్ని అధ్యయనం చేయాలని నిర్మాణం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. అధ్యయనం లేకపోతే పెడ ధోరణలు పెరిగిపోతాయి అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు పని చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిఐటియు మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి వెంకటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య రామిశెట్టి సురేష్, షేక్ లాల, బేతి శ్రీనివాసరావు, దూదిగం బసవయ్య, చిత్తూరు కిషోర్, గవరరాజు రాములు, మోక్షనందం తదితరులు పాల్గొన్నారు.

# లింక్ కాలువను త్వరగా పూర్తి చేయండి

**-పరిశీలించిన సిపిఐ బృందం.**

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :



సీతారామ ప్రాజెక్టు పరిధిలోని ఏన్కూరు వద్ద నుంచి నాగార్జున సాగర్ ఎడమ కాలువను కలిపే లింక్ కెనాల్ను త్వరగా పూర్తి చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం సిపిఐ ప్రతినిధులు లింక్ కాలువను పరిశీలించారు. ఈ-సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ లింక్ కాలువను త్వరితగతిన పూర్తి చేస్తే సాగర్ రెండవ జోన్-ఆయకట్టుతో పాటు మధ్యతరహా ప్రాజెక్టులైనా వైరా, లంకా సాగర్, ఇతర చెరువులు, కుంటల కింద సాగు భూములకు నీటి ఇబ్బంది,.తప్పుతుందని ఆయన తెలిపారు. సాగర్ ఎడమ కాలువ రెండవ జోన్ పరిధిలో రైతులు నీటి ఎద్దడి కారణంగా ప్రతి యేటా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. కృష్ణా నది పై ఎగువన ప్రాజెక్టులు కట్టడం నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరందించే విషయంలో ఆశలుసన్నగిల్లుతున్నాయని హేమంతరావు తెలిపారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్న కారణంగా సీతారామ ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేస్తే ఉమ్మడి ఖమ్మంజిల్లాకు ఉపయోగం జరుగుతుందని ఆయన తెలిపారు. సిపిఐ ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నాయకులు శింగు నర్సింహారావు, ఏపూరి బ్రహ్మం తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాలు అలవాటైతే భవిష్యత్ నాశనం

## -బోనకల్ ఎస్సై మధుబాబు

బోనకల్, జూన్ 26 సూర్య (మేజర్ న్యూస్):



యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ నాశనమవుతుందని బోనకల్ ఎస్సై మధుబాబు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి స్లోగన్లతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవిత కాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతారన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమంతా కష్టాలు, శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు. మాదకద్రవ్యాలు సేవించిన, కల్గి ఉన్నా చట్ట ప్రకారం కోర్టు శిక్ష విధిస్తుందని వివరించి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను సేవించడం వల్ల వచ్చే దుష్పరిణామాలను ఆరోగ్యపరంగా, చట్టపరంగా



వచ్చే ఇబ్బందులను గురించి పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు మాయదారుల్లో వచ్చి.. అడ్డదారుల్లో యువతను చేరి వారి జీవితాలను బలి తీసుకుంటున్నాయన్నారు. నిమిషాల మత్తుకు జీవితాన్ని తాకట్టు పెడుతోంది ఈ తరం అని ఇటీవల డ్రగ్స్ కేసులు విస్తృతంగా వెలుగులోకి వస్తుండటంతో మన పిల్లలు ఎంత వరకు సేఫ్ అనే ఆందోళన మొదలైందన్నారు. శరీరాన్ని గుల్లజేసి ఆయుష్షును క్షీణింపజేసే డ్రగ్స్‌తో జరభద్రంగా వుండాలంటూ యువతకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తం ఉండాలని, జీవితం చాలా విలువైందని, వృథా చేసుకోకండి అని హితబోధ చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏన్కూర్ మండల కేంద్రంలో ఎస్ఐ బాదావత్ రవి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురుకుల పాఠశాల విద్యార్థులచే ప్రధాన రహదారుల గుండా అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాలు బానిస కాకూడదు భవిష్యత్తు కల రాణీయద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మా రావు,పోలీస్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి గనుల విస్తరణ పనులను సందర్శించిన సంస్థ డైరెక్టర్



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని కిష్టారం మరియు జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనుల విస్తరణ పనులను సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు బుధవారం సందర్శించారు. గని విస్తరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, బ్లాస్టింగ్ సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను డైరెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు మాట్లాడుతూ బ్లాస్టింగ్ తీవ్రత పరిమితిమించకుండా చూడాలని చుట్టుపక్కల గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారకుండా రక్షణతో కూడిన బొగ్గు వెలికితీతకు సహకరించాలని గని విస్తీర్ణలో మట్టి త్రవ్వకానికి నూతనంగా విధులు చేపట్టిన పీ.సి పటేల్ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లక్ష్మణమూర్తి, మేనేజర్లు పి.నరసింహారావు, రామకృష్ణ, సెక్యూరిటీ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు, గనులను సందర్శించిన వారిలో ఉన్నారు.

## మాదక ద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండాలి

### -సబ్ ఇన్స్పెక్టర్ తోట నాగరాజు



సూర్య ప్రతినిధి మాదక ద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నేలకొండపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. దీని వలన సమాజంలో గౌరవం ను కోల్పోవటమే కాకుండా,నేరప్రవత్తిని కలిగి ఉంటారని అన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.అదే విధంగా నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం లో పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బోదులబండ లో వైద్యాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో తాండ్ర వినోద్ రావు

### -రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపు





సూర్య మేజర్ న్యూస్: తల్లాడ మండలం కల కోడిమ గ్రామంలో సంగీతం శ్రీనివాసరావు వారి కుమారుడు సాయిచంద్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిస్తున్న గంగాభవాని వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా పార్లమెంటు మరియు బీజేపీ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో వాటర్ ప్లాంట్ నూతనంగా నిర్మించడం చాలా సంతోషంగా ఉందని, గ్రామంలో త్రాగునీటికి అవసరమైనా సమస్యను గుర్తించి ప్రజలకు మినరల్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకున్న సంగీతం శ్రీనివాస్ రావుని వారి కుమారుడు సాయి చంద్ ని అభినందించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా ప్రజలు,నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం ఎలాగైతే కష్టపడి పనిచేసారో అదేవిధంగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది అని స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ పని చేయాలని, ఎప్పుడు ఈ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఏ సమస్యలు ఉన్న అందరూ కలవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,బీజేపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు,జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా నాయకులు క్రిష్ణ రాథోడ్,సంగీతం సాయి చంద్,బాలాజీ నాయక్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాదె క్రిష్ణ రావు, బీజేపీ మండల నాయకులు రాయల రమేష్,యల్లాంకి సుధాకర్,శీలం పుల్లారెడ్డి, గురునాధం,చల్లా నరేష్,కలకుడిమ గ్రామ పెద్దలు దిరిసాల నరసింహారావు,వడ్డే రామారావు,మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు,గ్రామ నాయకులు తాటికొండ నాగాచారి ముదిగుండ్ల శ్రీనివాస్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## డీ.గ్రేడ్ ఆపరేటర్ల ప్రమోషన్ పై బాధ్యత తీసుకోండి

### – ఇంటి కిరాయి రికవరీ నిలుపుదల చేయండి

### – సింగరేణి జి.ఎంకు వినతిపత్రం అందించిన ఏ.ఐ.టి.యూ.సి బ్రాంచ్ సెక్రేటరీ సుధాకర్



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ డి నుండి సీ గ్రేడ్ కు అర్హత వచ్చి 4 నెలలైనా ఇంతవరకు సీ గ్రేడ్ టెస్ట్ కు పిలువక పోవడం అన్యాయమని, అదేవిధంగా అయ్యగారిపేటలోని కార్మికుల క్వార్టర్లు హోదావుడిగా నాడు ఇచ్చి నేడు ఇంటి కిరాయి రికవరీ చేయటం విస్మయంగా ఉందని తక్షణమే డి గ్రేడ్ నుండి సి గ్రేడ్ కు అర్హత ఉన్న ఆపరేటర్లకు టెస్ట్ లు పెట్టి ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ మంగళవారం జే.వి.ఆర్ ఓసి డి గ్రేడ్ ఆపరేటర్లు జే.వి.ఆర్ ఓసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో జిఎం కి వినతిపత్రాలు అందజేశారు. సానుకూలంగా స్పందించిన జి.ఎం ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హత కలవారికి టెస్ట్ పెట్టి ప్రమోషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఇంటి కిరాయిల విషయంలో ఆలోచిస్తామని తెలిపినట్లు కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బీమయ్య, పిట్ కార్యదర్శి జి నరసింహారావు, ఉపేంద్ర చారి,సుధాకర్, మోతీలాల్ , అశోక్ బాలసుబ్రహ్మణ్యం, నరేందర్, రవికుమార్, సత్యనారాయణ, తిరుపతి, రాంబాబు, జహంగీర్ మహేష్, నాజర్, యాకూబ్ పాషా, రామకృష్ణ గౌడ్, గణేష్ ,నరసింహులు, శ్రీకాంత్, పి. శ్రీకాంత్, శ్రీధర్, మల్లారెడ్డి, రాజేందర్ , బెన్ని, రమేష్, ఎస్. రవికుమార్, రవి, ఎం.వి. చారి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



ఖమ్మం, సూర్య ప్రతినిధి ఈ నెల 28 న నిర్వహించనున్న జాబ్మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 న కూసుమంచి మండలం లోని పాలేరు బీపీరెడ్డి పంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ను వినియోగించుకోవాలని సూచించారు.పార్మా,ఐటీ జాబ్స్,మార్కెటింగ్, హెచ్ఎర్.ఎక్జిక్యూట్,కాల్ సెంటర్,డాటా ఎంట్రీ, అడ్మినిస్ట్రేషన్,రియల్ ఎస్టేట్స్ రిటైల్,హౌజ్ కీపింగ్ స్టోర్ మేనేజర్,డెలివరీ బాయ్స్,హెల్పర్,ఫిట్టర్, డ్రైవర్స్ తదితర ఉద్యోగాలు విద్యార్హత ను బట్టి యువతీ,యువకులకు ప్రాధాన్యత ఉంటుందని –అన్నారు. ప్రాముఖ్యత కలిగిన 65 కంపెనీలు ఈ జాబ్ మేళా లో దాదాపు 5 వేల కు పైగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వనున్నటు పేర్కొ న్నారు.ఇందు కొరకు ఇటువంటి రుసుం లేకుండా జాబ్ మేళాలో పాల్గొనాలని సూచించారు. అర్హత కలిగిన వారు హెల్ప్ లైన్ డెస్క్ కు ఫోన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ ఉన్నారు.